# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

25.10.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 124 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


# బస్సు బుగ్గి!

## 19 మంది సజీవ దహనం

### కర్నూల్ జిల్లాలో ఘోర ప్రమాదం.. ఏపీ, తెలంగాణలో విషాదం

బైక్‌ను ఢీకొనడంతో చెలరేగిన మంటలు

తెల్లవారుజాము 3.30గంటల ప్రాంతంలో ప్రమాదం



- కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద ఘటన
- ప్రమాద సమయంలో బస్సులో 41మంది ప్రయాణికులు
- వేమూరి కావేరి ట్రావెల్స్‌బస్సుగా గుర్తింపు
- ప్రమాదంపై ప్రధాని, రాష్ట్రపతి, తెలుగు రాష్ట్రాల సీఎంల దిగ్భ్రాంతి
- మృతులకు రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటన

యాటకందని విషాదం.. తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంట ల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషా దం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని... అందు లో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది.





శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2-3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. తాము వెళ్లాల్సిన చోటుకి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శు క్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది.




వివరాలు 2వ పేజీలో





## గురుపురబ్ ఉత్సవానికి ఆహ్వానం

**హైదరాబాద్,అక్టోబర్24 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పంజాబ్ మంత్రులు సంజీవ్ అరోరా, గుర్మీత్ సింగ్ ఖుడియన్ కలిసి పంజాబ్‌లో జరిగే 350వ గురుపురబ్ ఉత్సవానికి ప్రభుత్వం తరపున ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు. మంత్రుల బృందానికి సిఎం స్వాగతించి, శాలువా కప్పి సన్మానించారు.

## ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా అదనపు కలెక్టర్లు

### ప్రభుత్వం మరో కీలక నిర్ణయం


03


తెలంగాణ ప్రభుత్వంమరో కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జిల్లాల్లో అదనపు కలెక్టర్లని ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జాయింట్ కలెక్టర్ పదవి రద్దు చేసి.. కొత్త బాధ్యతలని అదనపు కలెక్టర్లకు అప్పగించింది.

## సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా?



### నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా రేవంత్!

బాకీ కార్డు విడుదల సందర్భంగా హరీష్ విమర్శలు


03


## అంగన్‌వాడీలకు సక్రమంగా సరకులు

సంక్షేమశాఖ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు


03




# బరిలో నిలిచింది 58మంది

- 23 నామినేషన్ల ఉపసంహరణ
- తేలిన జూబ్లీహిల్స్ అభ్యర్థుల లెక్క
- నియోజకవర్గంలో 4,01,365 ఓటర్లు
- వివరాలు వెల్లడించిన రిటర్నింగ్‌అధికారి




జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎ న్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్లు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉ న్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి.

**హైదరాబాద్, అక్టోబర్ 24:** ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే,



## ఆ పోలీసు 4 సార్లు రేప్ చేశాడు

### అరచేతిపై సూసైడ్ నోట్ రాసిన మహిళా డాక్టర్


04


మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఓ మహిళా డాక్టర్ ఆత్మహత్య చేసుకున్నది. అయితే ఆమె తన అరచేతిలో సూసైడ్ నోట్ రాసుకున్నది. గడిచిన అయిదు నెలల్లో ఓ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ నాలుగు సార్లు అత్యాచారం చేసినట్లు ఆ నోట్‌లో రాసిందామె.



# బస్సు బుగ్గి!

## 19మంది సజీవ దహనం.. కర్నూల్‌జిల్లాలో ఘోర ప్రమాదం

**బైక్‌ను ఢీకొనడంతో చెలరేగిన మంటలు**

**తెల్లవారుజాము 3.30గంటల ప్రాంతంలో ప్రమాదం**

**కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద ఘటన**

కర్నూలు : మాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరిగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని...అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది. శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2-3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. తాము వెళ్లాల్సిన చోటుకి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. భయానకమైన ఘటనా స్థలి దృశ్యాలు ప్రమాద స్థాయిని కళ్లకు కడుతున్నాయి. కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవగా.. మరొకరు పోలీసుల అదుపులో ఉన్నారు. బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న తర్వాత ద్విచక్రవాహనదారుడు కిందపడిపోయాడు. బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఆ సమయంలో బైక్‌లోని పెట్రోల్ లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు.. పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

ప్రమాదం నుంచి రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం బయటపడ్డారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ అనే యువకుడు బస్సు ప్రమాదంలో గాయాలైన వారిని ఆరుగురిని తన కారులో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమారెడ్డి బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి ఆగారు. పోలీసులకు ఆమె సమాచారం అందించడంతో వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్

**ప్రమాదానికి నిర్లక్ష్యం కారణమైతే చర్యలు తప్పవు**

**అధికారులు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్**

**బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీపై చర్యలకు ఆదేశం**

**అమరావతి :** కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు. అన్ని జిల్లాల్లో బస్సుల్లో సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు ఆదేశాలు జారీచేశారు. ప్రమాదానికి కారణం.. నిర్లక్ష్యమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ బస్సు యాజమాన్యానికి సీఎం హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం త్వరితగతిన అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షిస్తున్నారని సీఎంకు తెలియజేశారు మంత్రి. అలాగే ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

## బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 50వేల పరిహారం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 24:** కర్నూల్ జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ టూ బెంగళూరుకు వెళ్తోన్న కావేరీ ట్రావెల్స్ బస్సు చిన్నటేకూరులో బైకును ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉండగా, అందులో బైకర్‌తో పాటు 20మంది చనిపోయినట్లు సమాచారం. ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమైంది. అయితే, బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 50వేల చొప్పున పరిహారం ప్రకటించారు. బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా స్పందించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు.

## ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి

**అమరావతి :** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందని చెప్పారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో శుక్రవారం వేకువజామున మంటలు చెలరేగాయి. బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## బస్సు దుర్ఘటనపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దిగ్భ్రాంతి

**హైదరాబాద్ :** కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనపై తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం.. రహదారులపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని తెలియజేస్తోందన్నారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో శుక్రవారం వేమూరి కావేరి మంటలు చెలరేగాయి. బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు.



## ట్రావెల్స్ అక్రమాలు

**డయ్యూ డమన్లో రిజిస్ట్రేష్..ఆల్టరేషన్**

**సీటింగ్ బస్సును స్లీపర్ బస్సుగా మార్పు**

**తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతూ దందా**

**హైదరాబాద్ :** కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో 19 మందిని విగత జీవులుగా చేసిన వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమ బాగోతం తేటతెల్లం అయ్యింది. ఆ సంస్థ నిర్వహించిన ఈ బస్సు సీటింగ్ క్యారీయరే కానీ స్లీపర్ సర్వీస్ కాదని తేలింది. వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట హైదరాబాద్, చెన్నై, బెంగళూరు విశాఖపట్నం రూట్‌లలో టూరిస్టు పర్మిషన్లతో పర్యాటక ప్రాంతాలకు బస్సులను తిప్పే సంస్థగా నమోదైంది. తెలంగాణకు చెందిన హెబ్రాన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ బస్సును 2018లో కొనుగోలు చేసి 2023 వరకు నిర్వహించింది. ఆ తర్వాత వేమూరి వినోద్ కమార్ ఈ బస్సును కొనుగోలు చేసి తీసుకుని కేంద్ర పాలిత ప్రాంతమైన డయ్యూ డామన్‌లో తిరిగి రిజిస్ట్రేషన్ చేశారు. ఇక్కడే వేమూరి కావేరి సంస్థ అక్రమానికి తెరలేపింది. తెలుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేస్తే అధికారులు కొంత కఠినంగా ఉంటారన్న అంచనాతో డయ్యూ డామన్‌లో చేశారు. వాస్తవానికి ఈ సంస్థ ప్రధాన కార్యాయం ప్రకాశం జిల్లా ఒంగోలులో ఉంది. డయ్యూ డామన్‌లో ఆల్ ఇండియా పర్మిట్ తీసుకున్న కావేరి ట్రావెల్స్ .. ఒడిశాలోని రాయగడలో ఆల్టేషన్, ఫిట్‌నెస్ చేయించుకున్నారు. రాయగడ అధికారులు ఆల్టేషన్, ఫిట్‌నెస్ మంజూరు చేసేటప్పుడు బస్సు సామర్థ్యం, సీటింగ్ వివరాలను స్పష్టంగా పొందుపరిచారు. కేవలం ప్రమాదానికి గురైన బస్సుకు 43 సీట్ల సీటింగ్ పర్మిషన్ మాత్రమే ఇచ్చారు. కానీ కావేరి ట్రావెల్స్ సంస్థ స్లీపర్ క్యారీయర్‌గా మార్చింది. ఇలా మార్చడం బస్సు సామర్థ్యాన్ని అధిగమించడమే. డయ్యూ డామన్‌లో సీటింగ్ సామర్థ్యం ఉన్న బస్సు రవాణా పన్ను ఒక్క సీటుకు రూ.450 మాత్రమే అదే స్లీపర్ సీటు అయితే రూ.800 అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఛార్జీలు చాలా ఎక్కువ. తెలుగు రాష్ట్రాల్లో ఒక్క సీటుకు రూ.4500 పన్ను చెల్లించాలి. అదే స్లీపర్ సీటుకు అయితే రూ.12వేల చొప్పును ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించాలి. ఇలా ట్యాక్స్‌లను ఎగవేసేందుకే వేమూరి కావేరి ట్రావెల్స్ సంస్థ అక్రమ రిజిస్ట్రేషన్, ఆల్టేషన్ చేయించింది.

## కర్నూలు బస్సు ప్రమాదంలో ఇద్దరు టెక్కీల మృతి

**ఒకరు ఎపివాసి కాగా..మరొకరు తెలంగాణ వాసి**

**ఇద్దరు అమ్మాయిలూ బెంగుళూరులో పని**

**హైదరాబాద్ :** కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు మృతిచెందారు. ఏపీలోని బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం పూసపాడుకు చెందిన గన్నమనేని ధాత్రి (27), తెలంగాణలోని యాదాద్రి జిల్లా గుండాల మండలం వస్తకొండూరుకు చెందిన అనూషరెడ్డి చనిపోయారు. వీరిద్దరూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు. ధాత్రి ఇటీవల హైదరాబాద్‌లోని పెదనాన్న ఇంటికి వచ్చారు. అక్కడి నుంచి బెంగళూరు వెళ్లేందుకు గురువారం రాత్రి వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న ధాత్రి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతురాలి తల్లి వాణి, బంధువులు సంఘటనా స్థలానికి బయలుదేరి వెళ్లారు. ధాత్రి మృతికి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. యాదాద్రి జిల్లాకు చెందిన అనూషరెడ్డి దీపావళికి స్వగ్రామానికి వచ్చి గురువారం రాత్రి బెంగళూరుకు బయల్దేరారు. ఖైరతాబాద్‌లో బస్సు ఎక్కి ఈ దుర్ఘటనలో మృతిచెందారు. అనూష మృతితో ఆమె తల్లిదండ్రులు కన్నీమున్నీరవుతున్నారు. బస్సు ప్రమాదంలో మృతిచెందిన మరికొందరిని గుర్తించాల్సి ఉంది.

## కావేరి బస్సుపై తెలంగాణలో 16 చలాన్లు

**పెండింగ్‌లో రూ.23,120 ఫైన్లు**

**అనేక ఉల్లంఘన కేసులు ఉన్నట్లు గుర్తింపు**

**హైదరాబాద్ :** కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటన అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదానికి గురైన బస్సుపై తెలంగాణలో 16 చలాన్లు ఉన్నాయి. రూ.23,120 ఫైన్లు పెండింగ్‌లో ఉన్నాయి. 2024 జనవరి 27 నుంచి 2025 అక్టోబరు 9 వరకు ఈ బస్సు 16 సార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినట్లు తెలిసింది. 9 సార్లు నో ఎంట్రీ జోన్‌లోకి ప్రవేశించడంతో జరిమానాలు పడ్డాయి. హైస్పీడ్, డేంజరస్ డ్రైవింగ్ ఉల్లంఘనల పైనా చలాన్లు పడినట్లు తెలిసింది. ప్రమాదానికి గురైన బస్సు 9490 నంబరుతో రిజిస్టర్ అయినట్లు ఏపీ రవాణా శాఖ వెల్లడించింది. ఈ బస్సు ఫిట్‌గానే ఉందని, బైక్‌ను బలంగా ఢీకొట్టడం వల్లే బస్సులో మంటలు వచ్చాయని తెలిపింది. 'కావేరి ట్రావెల్స్ పేరిట రిజిస్ట్రేషన్ చేసి బస్సు నడుపుతున్నారు. 2018 మే 2న బస్సును డామన్ దయ్యూలో రిజిస్ట్రేషన్ చేశారు. ఈ బస్సుకు 2030 ఏప్రిల్ 30 వరకు టూరిస్ట్ పర్మిట్ జారీ అయ్యింది. ప్రమాదానికి గురైన బస్సు ఫిట్‌గా ఉంది. 2027 మార్చి 31 వరకు ఫిట్‌నెస్ ఉంది. 2026 ఏప్రిల్ 20 వరకు బస్సుకు ఇన్సూరెన్స్ ఉంది. బైక్‌ను బలంగా ఢీకొట్టడం వల్లే బస్సులో మంటలు వచ్చాయి. అన్ని కోణాల్లో పూర్థిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నాం. దర్యాప్తు నివేదిక మేరకు భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం అని రవాణా శాఖ పేర్కొంది. 2024 జనవరి 27 నుంచి 2025 అక్టోబరు 9 వరకు ఈ బస్సు 16 సార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినట్లు తెలిసింది. 9 సార్లు నో ఎంట్రీ జోన్‌లోకి ప్రవేశించడంతో జరిమానాలు పడ్డాయి. హైస్పీడ్, డేంజరస్ డ్రైవింగ్ ఉల్లంఘనల పైనా చలాన్లు పడినట్లు తెలిసింది. అయితే ఇప్పటి వరకు వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు యజమాన్యం ఇంక స్పందించిక పోవడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది.

## బస్సు ప్రమాదంలో ఆచూకీలేని తల్లీకొడుకు

**పటాన్‌చెరు :** కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నుంచి బయలుదేరిన వారు ఇద్దరు ఉన్నారు. బెంగళూరుకు చెందిన తల్లీ కుమారులు పిలోమి నాన్ బేబీ(64), కిషోర్ కుమార్(41) ఇటీవల దీపావళి పండగకు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని కృషి డిఫెన్స్ కాలనీలోని బంధువు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాము ఇంటికి వచ్చారు. గురువారం సాయంత్రం పటాన్‌చెరు అంబేద్కర్ కూడలి వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కి బెంగళూరు బయలుదేరారు. అయితే ఈ లోపే చిన్నటేకూరు వద్ద బస్సు ప్రమాదానికి గురవడంతో వీరు క్షేమంగా ఉన్నారా లేదా? అనేది తెలియడం లేదు. వారి ఆచూకీ కనుక్కునేందుకు రాము దంపతులు కర్నూలుకు బయలుదేరి వెళ్లారు.

## కాలిన బస్సును తొలగించే క్రమంలో అపశృతి

**క్రేన్ పక్కకు ఒరగడంతో డ్రైవర్‌కు గాయాలు**

**కర్నూలు :** కర్నూలు శివారులోని చిన్నటేకూరు సమీపంలో బస్సు ప్రమాదం జరిగిన స్థలంలో మరో దుర్ఘటన చోటు చేసుకుంది. ప్రమాదానికి గురైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును పక్కకు తీస్తుండగా క్రేన్ బోల్తా పడింది. ఈ ఘటనలో క్రేన్ డ్రైవర్‌కు గాయలయ్యాయి. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాలిన బస్‌ను తప్పించేందుకు క్రేన్‌ను రప్పించారు. అయితే బస్సును తీసే క్రమంలో ఒక్కసారిగా క్రేన్ పక్కకు ఒరిగింది. దీంతో డ్రైవర్‌కు గాయాలు అయ్యాయి. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు శుక్రవారం తెల్లవారు జామున ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. బైకును ఢీ కొని మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 25 అక్టోబర్ 2025 కరీంనగర్


# జూబ్లీహిల్స్ బరిలో 58 మంది అభ్యర్థులు

- తుది జాబితా ప్రకటన
- నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు




**హైదరాబాద్, అక్టోబర్ 24:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్టు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే, ఆయన మరణంతో ఉప ఎన్నిక రావడంతో ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతోపాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలోకి దిగారు. పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలవ్వడం చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల పరిశీలనతోపాటు ఉపసంహరణ వరకు క్షణక్షణం ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఈ ఉపఎన్నికలో చివరకు 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పలువురు అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను తమ ఉద్యమానికి వేదికగా మలచుకునేందుకు, తమ సమస్యలను ఫోకస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ కారణాలు పేర్కొంటూ నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలుకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించిమరీ నామినేషన్లు వేశారు. ప్రధానంగా ప్రాంతీయ రింగు రోడ్డు భూసేకరణ నిర్వాసితులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వేశారు. 12 మంది ప్రస్తుతం రంగంలో ఉన్నారు. యాచారం ఫార్మాసిటీ భూ నిర్వాసితులు 10 మంది దాఖలు చేశారు. తగిన పరిహారం ఇవ్వలేదని, భూములు తిరిగి అప్పగించాలనేది వారి డిమాండ్. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఒక సామాజిక వర్గం తరఫున 10 మంది నామినేషన్ వేశారు. ఉద్యోగ నియామక ప్రకటనలు లేవని నిరసిస్తూ నిరుద్యోగ జేఏసీ తరఫున 13 మంది నామినేషన్లు సమర్పించారు. పింఛన్లు సక్రమంగా రావడం లేదని పెన్షన్‌దారుల తరఫున 9 మంది సీనియర్ సిటిజన్లు నామినేషన్లు వేశారు. తెలంగాణ ఉద్యమకారుల తరఫున ఒకరు సమర్పించారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ప్రకటించారు. ఉపఎన్నికపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది ఓటర్లు పెరిగారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.2.84 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. రూ.3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుబడింది. ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో.. నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీ ప్యాట్ వినియోగిస్తాం అని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరకులు

- సంక్షేమశాఖ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు



**హైదరాబాద్, అక్టోబర్ 24 :** అంగన్వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనే, బాలామృతం, మురుకులు, బియ్యం సరఫరాపై జిల్లాల వారిగా మంత్రి సీతక్క సమీక్ష చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల ప్రగతిని మంత్రి సీతక్క సమీక్షించారు. పలు జిల్లాల్లో సరకుల సరఫరా ఆశించిన మేర లేకపోవడంపై కాంట్రాక్టర్లపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మాదిరిగా సరకుల సప్లైయర్స్ వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆజ్ఞాపించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకారం అందించడంలో రాజీ పడేది లేదని మందలించారు. లబ్దిదారులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుకుం జారీ చేశారు. చిన్నారుల సంరక్షణ విషయంలో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. చిన్నారులు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన సమయం నుంచి వారు వెళ్లే వరకు సిబ్బంది బాధ్యత వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగు నీటి సదుపాయం, టాయిలెట్ సౌకర్యాల కల్పన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని మార్గనిర్దేశర చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల కనీసం ఒక చిన్నారి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మంత్రి సీతక్క. ప్లే స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయనే భరోసాను తల్లిదండ్రులకు కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా ప్రోగ్రెస్ రిపోర్టులు పంపించాలని ఆజ్ఞాపించారు. అంగన్వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బాల్య వివాహాలు జరుగకుండా చూడాలని దిశానిర్దేశర చేశారు. ఈ సమీక్షలో మంత్రి సీతక్కతోపాటు ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌తో నారా రోహిత్ భేటీ

## పెళ్లికి ఆహ్వానిస్తూ పత్రిక అందచేత

**హైదరాబాద్,అక్టోబర్ 24:** టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తన వివాహానికి రావాలని సీఎంను ఆహ్వానించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నారా రోహిత్ – శిరీషల వివాహం ఈ నెల అక్టోబర్ 30న హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వివాహ వేడుకలను ఏకంగా నాలుగు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు నారా కుటుంబం ఏర్పాట్లు చేస్తోంది.

# పోచారంలో ప్రహారీ తొలగింపు

## హైడ్రా చర్యలతో స్థానికుల ఆనందం

**హైదరాబాద్,అక్టోబర్ 24:** ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో సుమారు రూ.60 వేల కోట్ల విలువైన వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంది. చెరువులు, కుంటలకు కబ్జాదారుల నుంచి విముక్తి కల్పించి పునరుద్ధరిస్తున్నది. గ్రేటర్ హైదరాబాద్ పోచారంలో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను శుక్రవారం హైడ్రా తొలగించి 8 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించింది. 1978లో 27 ఎకరాల ఎకరాల్లో 400 ప్లాట్లతో జీపీ లే అవుట్ ఏర్పాటు చేయగా.. అందులో ఓ వ్యక్తి 6.18 ఎకరాల భూమిని తమదే అంటూ అక్రమంగా ప్రహరీ నిర్మించాడు. అక్రమ ప్రహరీపై సుమారు 8 ఏళ్లుగా పోరాడిన లే అవుట్ సొసైటీ.. చివరకు ప్రజావాణిలో హైడ్రాకు ఫిర్యాదు చేసింది. సొసైటీ సభ్యుల ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. అక్రమంగా నిర్మించినట్లు గుర్తించారు. దీంతో ప్రహరీ గోడను తొలగించారు హైడ్రా సిబ్బంది. 8 ఏళ్లుగా ఉన్న సమస్యకు హైడ్రాతో పరిష్కారం లభించడంతో హైడ్రా చర్యల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు స్థానికులు.

# సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా?

## నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా రేవంత్!

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గట్టిగా బుద్ది చెప్పాలి

## బాకీ కార్డు విడుదల సందర్భంగా హరీష్ విమర్శలు

**హైదరాబాద్, అక్టోబర్ 24:** సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారని అంటే ఘాటుగా హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లిహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మేం హామి ఇస్తున్నాం. అసెంబ్లీ వేదికగా మీకోసం పోరాటం చేస్తం. మొన్న అడిగితే ఒక్కటే నాడు అసెంబ్లీ పెట్టి పారిపోయిండు. అసెంబ్లీ పెట్టడానికి కూడా భయమే. జెన్కో, జీపీవో, పోలీసు, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల కోసం బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది. అన్ని జిల్లా కేంద్రంలో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేస్తం. ప్రత్యక్ష పోరాటం బిఆర్ఎస్ చేస్తుంది. మీకు అండగా ఉంటది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.





# ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా అదనపు కలెక్టర్లు

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్ 24:** తెలంగాణ ప్రభుత్వంమరో కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జిల్లాల్లో అదనపు కలెక్టర్లని ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జాయింట్ కలెక్టర్ పదవి రద్దు చేసి.. కొత్త బాధ్యతలని అదనపు కలెక్టర్లకు అప్పగించింది. ఈ క్రమంలో అడవి భూసర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి రానున్నాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పర్యవేక్షణలో అమలు చేయనుంది. అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించింది.

# చిన్న కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు

**హైదరాబాద్, అక్టోబర్ 24:** చిన్న కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా 3,610 మంది చిన్న కాంట్రాక్టర్లకు రూ.94.77 కోట్ల బిల్లులు చెల్లించింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి ఈ సందర్భంగా చిన్న కాంట్రాక్టర్లంతా ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన పెండింగ్ బిల్లులు కూడా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. బిల్లుల చెల్లింపుతో ఉపశమనం కలిగిందని కాంట్రాక్టర్లు తెలిపారు.

# ఆస్ట్రేలియాలో శ్రీధర్ బాబు పర్యటన





**హైదరాబాద్,అక్టోబర్24 :** ఆస్ట్రేలియాలో తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా విక్టోరియా పార్లమెంట్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ లీ తార్లామిస్, పార్లమెంటరీ సెక్రటరీ షీనా వాట్ ఘన స్వాగతం పలికారు. శాసన ప‌క్రియలు, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీపై సుదీర్ఘంగా చర్చించారు. పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలంటే పౌరుల భాగస్వామ్యం కీలకమని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ ఆధారిత, పౌర కేంద్రిత పాలన వైపు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ? విక్టోరియా ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్ పెంచేందుకు చొరవ చూపుతామని మంత్రి తెలిపారు. అలాగే తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్‌ను విక్టోరియా ప్రతినిధులకు మంత్రి వివరించారు.ఇక... రాష్ట్రంపై విక్టోరియా నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ రోల్ మోడల్ రాష్ట్రం అంటూ కొనియాడారు. ద్వైపాక్షిక సహకారం పెంపొందించేందుకు కృషి చేస్తామని విక్టోరియా ప్రతినిధులు హామీ ఇచ్చారు.

# సాహితీ ఇన్‌ఫ్రా ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

**హైదరాబాద్, అక్టోబర్ 24:** హైదరాబాద్‌లోని సాహితీ ఇన్‌ఫ్రా ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ జప్తు చేసింది. రూ.12.65 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన చేసింది. ఫ్రీలాంచ్ ఆఫర్ పేరుతో సాహితీ ఇన్‌ఫ్రా మోసం చేసినట్లు గుర్తించిన అధికారులు.. కంపెనీ డైరెక్టర్ పూర్ణచందర్‌రావుతో పాటు కుటుంబ సభ్యులపై మనీ లాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ సంస్థ ఫ్రీ లాంచ్ ఆఫర్ పేరుతో బాధితుల నుంచి రూ.842 కోట్లు వసూలు చేసినట్టు అధికారుల దర్యాప్తులో తేలింది. రెరా, హెచ్ఎండీఏ నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినట్టు వెల్లడయింది. రూ.216.91 కోట్లు నగదు లెక్కల్లో చూపలేదని అధికారులు తెలిపారు. కస్టమర్ల నుంచి వసూలు చేసిన డబ్బుతో.. కంపెనీ డైరెక్టర్లు స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు ఈడీ గుర్తించింది. ఇప్పటివరకు ఈడీ161.50 కోట్ల ఆస్తులు సీజ్ చేసింది. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుందని.. లక్ష్మీనారాయణ, పూర్ణచంద్రరావు జైలులో ఉన్నారని అధికారులు వివరించారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై అగ్నిప్రమాదం

## కారులో మంటలు చెలరేగి దగ్ధం



**హైదరాబాద్, అక్టోబర్ 24:** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై అగ్నిప్రమాదం జరిగింది. రన్నింగ్‌లో ఉన్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు గుర్తించిన కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అప్రమత్తమై కిందకు దిగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై అగ్నిప్రమాదం జరిగింది. సిద్దిపేట నుంచి హైదరాబాద్ కు కొందరు వ్యక్తులు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. హైదరాబాద్ ఓఆర్ఆర్ కి రాగానే ఒక్కసారిగి మంటలు చెలరేగాయి. గమనించిన అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులు వెంటనే కారు దిగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. చూస్తూండగనే కారు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని మంటలార్పారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



## సంపాదకీయం



# బంగారం ధరలను నిర్ణయించేదెవరు?

బంగారం ధరలను ఎవరు నిర్ణయిస్తారు.. ఇది అతి పెద్ద ప్రశ్న. సామాన్యుల నుంచి అసామాన్యుల వరకు ఉన్న భేతాళ ప్రశ్న. పెట్టుబడులు పెడుతూ పోతుంటే..అమ్మకాలు పెరిగితే ధరలు తగ్గాలి. కానీ తగ్గడం లేదు. ఇటీవల ఒక్కరోజులో 9వేలు తగ్గిందని తెగ ప్రచారం చేశారు. కానీ ఎంత పెరిగితే 9 వేలు తగ్గిందో చెబితే బాగుండేది. నిజానికి ఇప్పటికే సామాన్యులు వన్ గ్రామ్ గోల్డ్‌పై మోజు పెంచుకున్నారు. గిల్టు నగలకు ప్రాధన్యం పెరిగింది. బంగారంతో పోలిస్తే దీనిని గుర్తించలేం. ప్రపంచ వ్యాప్తంగా బంగారం నిల్వలు, పెరుగుదలపై అన్నీ భేతాళ కథలే వినిపిస్తున్నాయి. నిజానికి బంగారం మీద మోజు తగ్గించుకుంటే జీవితాలు బగుపడతాయి. తులం బంగారం మెడలో వేసుకుని వెళ్లినా పుటుక్కున చంపేసి లాక్కెళ్లుతున్నారు. ఇటీవల వరుసగా జరి గిన ఘటనలు చూస్తుంటే బంగారం ధరలు పెరగడంతో దొంగలు ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడడం లేదు. బంగారం, వెండి ఏది ఉన్నా ప్రాణా లమీదకు రావడం ఖాయం. బంగారం, వెండి ధరలు ఇలా అనూహ్యంగా పెరుగుతూపోతుంటే సామాన్యులు ప్రత్యామ్నా యాలపై దృష్టి పెట్టక తప్పడం లేదు. బంగారానికి వన్ గ్రామ్ గోల్డ్ ఆర్నమెంట్లు వచ్చినట్లే ..వెండిలో జర్మన్ సిల్వర్ అందుబాటులోకి వచ్చింది. ఇది కూడా ఎవరు గుర్తించలేరు. అచ్చు వెండిలాగే ఉంటుంది. ఇప్పుడు పెళ్లిళ్లు పేరంటాల్లో జర్మన్ సిల్వర్ తళుక్కుముంటోంది. ఫోటోగ్రఫీ కోసం వన్ గ్రామ్ గోల్డ్ నగలు మెరిసి పోతున్నాయి. ప్రజలు తమవల్ల కానప్పుడు వ్యామోహం తగ్గించుకుంటా రనడానికి ఈ రెండు లోహాల వాడకాన్ని గుర్తించవచ్చు. అయితే భారతదేశంలో బంగారం ధరలు గతంలో ఎప్పుడూ లేనంతగా మరొకసారి చరిత్ర సృష్టిస్తున్నాయి. ఆగస్టు నుండి బంగారం ధరలు ప్రతి వారం మూడు నుండి నాలుగుసార్లు కొత్త రికార్డులు సృష్టిస్తూ, ఆకాశాన్నంటుతున్నాయి. వరుసగా ధరల పెరుగు దలతో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైని తాకాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న జియోపాలిటికల్ ఉద్రిక్తతలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం ప్రభావం, అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పెట్టుబడి దారుల నమ్మకంపై దెబ్బతీస్తున్నా యి. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరల కదలికలపై అం దరి చూపు పడింది. భారతదేశంలో బంగారం ధరల నిరంతర పెరుగుదల అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్ రేట్ల పెరుగుదలతో సమాంతరంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారులు భద్రతా ద్రవ్యంగా బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తు న్నారు. దీపావళి వారంలో రికార్డు స్థాయిలను తాకిన తర్వాత, అక్టోబర్ 24న భారతదేశంలో బంగారం, వెండి ధరలు కొంత తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో లాభాల బుకింగ్,డాలర్ బలపడటం వల్ల ధరల్లో స్వల్ప సవరణ కనిపించింది. బం గారం మరియు వెండి ధరలు పరిశీలిస్తే తాజాగా 24 క్యారెట్ బంగారం గ్రాముకు 12,507, 22 క్యారెట్ బంగారం గ్రాము కు 11,464, 18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,380 గా ఉంది. వెండి కిలో ధర 1.59 లక్షలుగా నమోదైంది. దీపావళి ర్యాలీ తర్వాత ఇది మార్కెట్ సాధారణ సవరణగా పరిగణించ బడుతోంది. మొత్తంగా బంగారం ధరల పెరుగుదల ఇప్పుడు కొందరికి ఆనందంగానూ ఉంది. తరతరాలుగా ఇంట్లో మూ లుగుతున్న బంగారం ఉన్న వాళ్లకు ఇదో ఆస్తిగా నిలుస్తోంది. తులం బంగారంపై బ్యాంకులు కూడా 70 నుంచి 80 వేల వరకు రుణాలను ఇస్తున్నాయి. సామాన్యులకు దూరమవుతున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకు తోంది. అంతర్జాతీయ పరిణామాలు,పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తొంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన్న మాట ఎవరూ కాదనలేరు. అలా గని బంగారం పెరుగుతుందో పెరగదో, ఒక వేళ తగ్గుతుందా, ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంది, ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలన్న అంశాలపై పూర్తి అంచనా, విశ్లేషణలు అవసరం. ఎందుకంటే ఒక్కోసారి మనం కొన్న ధరలు అలాగే ఉంటాయని అనుకోవడానికి లేదు. ఏ క్షణమైనా ధమాల్ మని అనవచ్చు. అప్పుడే బంగారం లాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు. వీటిపై ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారు. బంగారం ధర పెరుగుతుందనో, తగ్గుతుందనో ఊహించడమంటే అదొక లాటరీగానే భావించాలి. మార్కెట్ విశ్లేషకుల అంచనా కూడా ఇదే. కొందరైతే సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగారం ఖరీదు బాగా తగ్గుతుందంటున్నారు. కనుక అంతవరకు ఆగితేమంచిదని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆడవారికి ఊరటే. మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూసే అవకాశమే ఉందని, అంతర్జాతీయ స్థాయిలో మార్పులు వస్తే తగ్గడం ఖాయమంటున్నారు. ప్రధానంగా దుబాయ్ వంటి అరబ్ దేశాలలో, భారతదేశంలో మహిళలు బంగారాన్ని ఆభరణాలుగా చేయించుకుని ధరించేందుకు మోజు పడతారు. అలా బంగారాన్ని దాచుకున్న వాళ్ళకి ఇప్పుడు అనూహ్యంగా ధనం వచ్చి చేరినట్లే. ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నాయ పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయి. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలోనే గోల్డ్ వెండి కి గిరాకీ విపరీతంగా ఉంటోందని విశ్లేషణలు వస్తున్నాయి. భౌతిక రాజకీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల కారణంతో ఈ ఏడాది ఇంతవరకు బంగారం ధర 67 శాతం పెరి గింది. మార్కెట్ అని శ్చితులు ఇలాగే ఉంటే బంగారం మోజు తగ్గించుకోవడమే శ్రేయస్కరం. ఒకప్పుడు షేర్ మార్కెట్ మీద ఇలాంటి అంచనాలతో జనం పెట్టుబడిపెట్టేవారు. అలా పెట్టుబడి పెట్టి మోసపోయిన వారూ ఉన్నారు. కాబట్టి ఈ పెరుగుదలతో ఆనందపడరాదు. మోసపోరాదు.

# అది మహాగఠ్‌బంధన్ కాదు.. లఠ్‌బంధన్

- జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు
- ఆర్జేడీ అకృత్యాలపై యువకులకు అవగాహన కల్పించాలి
- ఆర్జేడీ గత పాలనపై ప్రధాని నరేంద్ర మోదీఘాటు వ్యాఖ్యలు



**పాట్నా, అక్టోబర్ 24:** బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్'పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు తమ దురాగతాలను దాచిపెట్టేందుకు ఎంత ప్రయత్నించినా.. ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలది 'మహాగఠ్‌బంధన్' కాదని.. 'లఠ్‌బంధన్ అంటే నేరస్థుల కూటమి అని విమర్శించారు. ఆ పార్టీల నేతలంతా బెయిల్‌పై బయట తిరుగుతున్నవారేనని పేర్కొన్నారు. 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్: యువ సంవాద్' ఆడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. బిహార్‌లో ఆర్జేడీ పాలనలో సాగిన అకృత్యాలపై నేటి తరం యువకులకు అవగాహన కల్పించేలా భాజపా శ్రేణులు చొరవ తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే సర్కారు నేతృత్వంలో అభివృద్ధి మహాయజ్ఞం జరుగుతోందన్నారు. బిహార్ సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అందుకే.. స్థానిక యువత సైతం 'వేగంగా దూసుకెళ్తోంది బిహార్.. మరోసారి ఎన్డీయే సర్కార్' అని నినదిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారు. స్థానికంగా మావోయిస్టులను నిర్మూలించే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో టెక్నాలజీ, స్టార్టప్ హబ్‌లను సృష్టించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి. యువత కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ఎన్డీఏ అంటే వికాసం

## ఇండియా కూటమి వినాశనం

### బీహార్ ఎన్నికల ప్రచారంలో జెపి నడ్డా విసుర్లు



**పాట్నా,అక్టోబర్ 24 :** బిహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ.. రంగ్‌దారీ (దోపిడీ), జంగల్‌రాజ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం)లకు ప్రతీక అని విమర్శించారు. బిహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. తాను పట్నాలోనే పుట్టానని, బిహార్‌లోనే 20 ఏళ్లు గడిపానని.. ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీలు.. 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయన్నారు. మాజీ గ్యాంగ్‌స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునాథ్‌పుర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బిహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తోందన్నారు. తేజస్వీ యాదవ్ ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని భాజపా ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. 2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వీ చెబుతున్నారు. దీనికి రూ.12 లక్షల కోట్లు అవసరం అవుతాయి. రాష్ట్ర మొత్తం బ్జడెట్ దాదాపు రూ.3 లక్షల కోట్లు. మరి ఎక్కడి నుంచి ఉద్యోగాలు కల్పిస్తారని ఓ మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఓటర్లకు ఆర్జేడీ తప్పుడు వాగ్దానాలు ఇస్తోందని, ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు విశ్వసించరని చెప్పారు.

# భారత సంతతి వ్యక్తిపై మూన్‌లైటింగ్ ఆరోపణలు

## కేసు రుజువయితే 15 ఏళ్ల జైలు ఖరారు







**వాషింగ్టన్, అక్టోబర్ 24:** భారత సంతతికి చెందిన మెహుల్ గోస్వామి అనే వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు. మూన్‌లైటింగ్ చేయడమే అతడి అరెస్టుకు కారణం. ఒక వ్యక్తి సాధారణ ఉద్యోగ సమయం తర్వాత కూడా మరో ఉద్యోగం చేయడాన్ని మూన్‌లైటింగ్ అంటారు. న్యూయార్క్ వాసి అయిన గోస్వామి న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్‌లో పనిచేస్తున్నాడు. ఇది అతడి ప్రాథమిక ఉద్యోగం. ఈ సమయంలో అతడు మాల్టాలోని గ్లోబల్‌ఫౌండ్రీస్ సెమీకండక్టర్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా కూడా విధులు నిర్వహిస్తున్నాడు. 2022 నుంచి అతడు ఇందులో కాంట్రాక్టర్‌గా ఉన్నాడు. ఇ మెయిల్‌ల ఆధారంగా గోస్వామి మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర నిధుల్లోంచి దాదాపు రూ.44 లక్షలు దొంగతనం కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తించాల్సిన సమయంలోనే.. ప్రైవేటు కంపెనీ కోసం పనిచేస్తుండటంతో అక్టోబరు 15న అధికారులు అతడిని అరెస్టు చేశారు. 'నిజాయతీగా సేవ చేసేందుకే ప్రభుత్వ ఉద్యోగులకు ఆ బాధ్యతలు అప్పగిస్తారు. గోస్వామి దాన్ని తీవ్రంగా ఉల్లంఘించాడు. రాష్ట్రం కోసం పనిచేస్తున్నా అని చెప్పుకుంటూ.. మరో కంపెనీ కోసం పూర్తి సమయం కేటాయించాడు. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బుతో సహా ప్రజా వనరులను దుర్వినియోగం చేయడమే' అని ఇన్‌స్పెక్టర్ జనరల్ లూసీ లాంగ్ పేర్కొన్నారు. ఇటీవల అధికారులు గోస్వామిని కోర్టులో హాజరుపరచగా.. అతడు బెయిల్ లేకుండానే విడుదలయ్యాడు. అయితే, కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతుంది. ఇందులో నేరం రుజువైతే అతడికి 15 ఏళ్లు జైలు శిక్ష పడుతుంది. ఇక, గోస్వామి అరెస్టు నేపథ్యంలో మూన్‌లైటింగ్ గురించి మరోసారి చర్చ జరుగుతుంది.

# ఆ పోలీసు 4 సార్లు రేప్ చేశాడు

## అరచేతిపై సూసైడ్ నోట్ రాసిన మహిళా డాక్టర్






సతారా: మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఓ మహిళా డాక్టర్ ఆత్మహత్య చేసుకున్నది. అయితే ఆమె తన అరచేతిలో సూసైడ్ నోట్ రాసుకున్నది. గడిచిన అయిదు నెలల్లో ఓ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ నాలుగు సార్లు అత్యాచారం చేసినట్లు ఆ నోట్‌లో రాసిందామె. ఫల్టన్ సబ్ జిల్లా ఆస్పత్రిలో ఆమె మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. మానసికంగా, భౌతికంగా ఎస్సై గోపాల్ బద్నే తనను వేధించినట్లు ఆమె తన చేతిపై రాసుకున్న నోట్‌లో పేర్కొన్నది. పోలీసులు అదేపనిగా వేధించడం వల్ల తాను ఆత్మహత్యకు పాల్పడినట్లు వెల్లడించింది. ఈ ఆత్మహత్య ఘటన పట్ల మహారాష్ట్రలో రాజకీయ దుమారం చెలరేగుతున్నది. ప్రస్తుతం నిందిత పోలీసు ఆఫీసర్‌ను సస్పెండ్ చేశారు. ఆత్మహత్య చేసుకోవడానికి ముందు కూడా ఆమె డీఎస్పీకి లేఖ రాసింది. జూన్ 19వ తేదీన ఫల్టన్‌లో ఉన్న డిప్యూటీ ఎస్పీకి ఆ లేఖను పంపింది. ఫల్టన్ గ్రామీణ పోలీసు శాఖలో పనిచేస్తున్న ముగ్గురు ఆఫీసర్లు కూడా తనను వేధించినట్లు ఆమె పేర్కొన్నది. దీనిపై లీగల్ చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో కోరింది. బద్నెతో పాటు పాటిల్, లద్‌పుత్రే ఆఫీసర్లు పేర్లను కూడా ఆమె తన లేఖలో వెల్లడించింది. తన కేసును తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని ఆమె గతంలో తన లేఖలో తెలిపింది. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆదేశాల ప్రకారం ఆఫీసర్ బద్నేను సస్పెండ్ చేశారు. రక్షించాల్సిన పోలీసులే మహిళలను వేధిస్తే, అప్పుడు న్యాయం ఎలా దొరుకుతుందని విజయ్ నామ్‌దేవ్ ఆరోపించారు.

# ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది

## ఐక్యరాజ్య సమితి పసనితీరు అందుకు తగ్గట్లుగా లేదు

### భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 24:** ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళ్తుందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దాని నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించలేవని వ్యాఖ్యానించారు. ఈక్రమంలో యూఎన్‌లో అంతా సరిగా లేదన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది అత్యవసరమైనప్పటికీ.. యూఎన్‌లో మార్పులు జరిగేలా ఆ సంస్కరణలు ఉండాలన్నారు. ఐరాసకు భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని.. అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ.. యూఎన్ నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. ఐరాస 80వ వార్షికోత్సవం నేపథ్యంలో పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. వివాదాల యుగంలో శాంతి అనేది అవసరమని జై శంకర్ పేర్కొన్నారు. ఇటీవల మైనారిటీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలంటూ ఐరాస మానవ హక్కుల కమిషన్ ప్రస్తుత ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. దీనికి భారత్ దీటుగా బదులిచ్చింది. ఆ దేశం జాత్యహంకారం, క్రమబద్ధమైన వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించింది. ముందు వాటిని పరిష్కరించుకోవడంపై దృష్టిపెట్టాలని సూచించింది. మరోవైపు.. పహల్గాంలో పౌరులపై జరిగిన ఉగ్రదాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండించినప్పటికీ.. పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోలేదు. యూఎన్ సమావేశాల్లో పదేపదే కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడంతో పాటు భారత్‌పై నిందలు మోపే ప్రయత్నాలు చేస్తుంది. అయితే, భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో జై శంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. ఇక, గురువారం యూఎన్‌లో జరిగిన సమావేశాల్లో పాక్ దౌత్యవేత్తలు ఉగ్రవాదులను స్వాతంత్ర్య సమరయోధులుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అయితే, భారత్ వీటిని తీవ్రంగా వ్యతిరేకించింది.

# మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాం

- రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి, వికారాబాద్:** మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం కోట్ పల్లి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తాండూరు శాసనసభ్యులు బి.మనోహర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కోట్ పల్లి చెరువులో మూడు రకాలతో కూడిన 10 లక్షల పై చిలుకు చేప పిల్లలను వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... ముదిరాజు కుటుంబాలు కులవృత్తిని ఆధారంగా చెరువుల్లో చేపలను పట్టుకొని తమ కుటుంబాలను పోషించుకుంటారన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా పెద్ద ఎత్తున రిజర్వాయర్లు, ప్రాజెక్టులు,చెరువులలో చేప పిల్లలను వదలడం జరుగుతుందని ఆయన అన్నారు.గత ప్రభుత్వాలు మత్స్యకారులను సరిగ్గా పట్టించుకోలేదని చెరువుల్లో ఎన్ని చేపలను వదిలారో కూడా లెక్కలు లేవని ఆయన అన్నారు.జిల్లాలో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం జరిగిందని దీనికి కోటి 7 లక్షల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 5 లక్షల మత్స్య కారుల కుటుంబాలకు జీవనోపాధి కలిగే విధంగా 123 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. మత్స్యకారులు ఏదైనా ప్రమాదాలకు గురి అయినట్లయితే కోటి 40 లక్షల ఉచిత బీమాకు గాను ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మత్స్యకారుల సంఘాల్లో సభ్యత్వ సమస్య ప్రధానంగా ఉందని ఇట్టి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. తాండూరు నియోజకవర్గం లో శాసన సభ్యుల సహకారంతో నిర్మాణం చేపట్టడం సంతోషదాయకమని ఇందుకు ఎమ్మెల్యే కి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 120 కోట్ల నిధులను వెచ్చించి ముదిరాజుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాల్లో లబ్ది పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కోట్ పల్లి ప్రాజెక్టులో ఎన్నడూ లేని విధంగా పది లక్షలకు పైగా చేప పిల్లలను వదలడంతో మత్స్యకారులకు ఆదయపరంగా లబ్ది చేకూర్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స శాఖ కార్పోషన్ చైర్మన్ మట్టి సాయి కుమార్, మురిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, స్పోర్ట్స్ చైర్మన్ శివా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, మత్స్య శాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస్, ఏడి వెంకన్న, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీవో డానియల్, ముదిరాజ్ సంఘం జిల్లా ఇంచార్జ్ శ్రీధర్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ తాజుద్దీన్‌కు 'ఎడ్యుకాన్ అవార్డు'

- ఎంపీ, ఎమ్మెల్సీ చేతుల మీదుగా అందుకున్న 'స్కూల్ డైరెక్టర్'
- విద్యా రంగానికి చేసిన విశేష కృషి జాతీయ స్థాయిలో గుర్తింపు

**నేటి సాక్షి, కాగజ్‌నగర్:** విద్యా రంగానికి చేసిన విశేష కృషికి గాను తెలంగాణ ఎంసీ గుఫీ స్కూల్ డైరెక్టర్ మహమ్మద్ తాజుద్దీన్ కు జాతీయ స్థాయిలోగుర్తింపు లభించింది. విశాఖపట్నంలోని ఫెయిర్‌ఫీల్డ్ బై మారియట్ హోటల్ లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఎంపీ భరత్, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి చేతుల మీదుగా 'ఎడ్యుకాన్ అవార్డు-2025'ను అందుకున్నారు. విద్యారంగానికి చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును జాతీయ స్థాయిలో అందజేస్తారు. మల్ల బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్‌మెంట్, స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఐఎస్ఏ, ఏపీపీఎస్ యూఎంఏ, ట్రస్మా సహకారంతో ఈ అవార్డును ప్రదానం చేశారు. కార్యక్రమంలో కేజీబీవీస్ కార్యదర్శి దేవానంద రెడ్డి, నిసా అధ్యక్షుడు కులభూషణ్ శర్మ, ఏపీపీఎస్ యూఎంఏ పూర్వ అధ్యక్షుడు, చీఫ్ మెంటార్ ఎ. కృష్ణారెడ్డి, జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎస్. శ్రీనివాస రావు, ట్రస్మా అధ్యక్షుడు ఎస్. మధుసూదన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ విద్యార్థులతో అకడమిక్ ప్రెజెంటేషన్లు, వినూత్న బోధనా పద్ధతులపై ఒక డెమాన్‌స్ట్రేషన్ క్లాస్, ది ఎడ్యుకాన్ అవార్డ్స్ సన్మాన వేడుకలు నిర్వహించారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

- 407 పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు
- జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్



**నేటి సాక్షి, హైదరాబాద్:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజవర్గ ఉప ఎన్నిక కు సంబంధించి 407 పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ తెలిపారు. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసిన దృష్ట్యా జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో హైదరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ తో కలిసి జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు, నోటా తో కలిపి మొత్తం 59 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. ఈవీఎంల ద్వారా ఈ ఎన్నిక కోసం 4 బ్యాలెట్ యూనిట్లను వాడుతున్నట్లు తెలిపారు. ఫలితంగా ఓటింగ్ కంపార్ట్మెంట్ సాధారణ సైజు కంటే పెద్దగా ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ప్రిసైడింగ్ అధికారికి తప్ప ఓటర్లకు, ఏజెంట్లకు, ఇతర పోలింగ్ పర్సన్ లు , భద్రతా సిబ్బందికి అనుమతి లేదని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పు గుర్తింపు కార్డు కాదని, ఇది ఓటర్ల సౌలభ్యం, సమాచారం కోసం మాత్రమే ఉద్దేశించిందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన 12 ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తమ వెంట ఓటర్లు తీసుకురావడం తప్పనిసరి అన్నారు. ఉప ఎన్నిక పోలింగ్ కోసం 600 ప్రిసైడింగ్ అధికారులు, 600 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1200 మంది ఓపిఓ లను పోలింగ్ పర్సన్ లుగా వినియోగించుకోనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలిపేందుకు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం వర్గం పరిధిలో విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పోలింగ్ సమయంలో మహిళల కోసం ప్రత్యేక క్యూ లైన్ లో ఉంటాయన్నారు. దివ్యాంగ ఓటర్ల కోసం రవాణా సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 2.83 కోట్ల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఎంసీసీ ఉల్లంఘనలకు పాల్పడ్డ 11 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. సోషల్ మీడియాలో మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి తప్పుడు ప్రచారం చేస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ సారి ఎన్నికలలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల సౌకర్యార్థం పలు నూతన విధానాలను చేపట్టిందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులను సరిగ్గా గుర్తించేందుకు వీలుగా బ్యాలెట్ యూనిట్లలలో ఉంచే పేపర్ లో అభ్యర్థుల ఫోటోలను కలర్ లో ముద్రించనుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ అసిస్టెంట్ కేంద్రమును పెడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. అలాగే ప్రతి పోలింగ్ లొకేషన్ లో మొబైల్ డిపాజిట్ కౌంటర్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులలో ఓటర్ల సీరియల్ నంబర్ ,పార్ట్ నంబర్ ను పెద్ద అక్షరాలతో, స్పష్టంగా చదవడానికి వీలుగా ముంద్రిస్తుందన్నారు. బీఎల్ఓల చేతనే ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ ఉంటుందని స్పష్టం చేశారు. వీటి ముద్రణ పూర్తయిందని రేపటి నుంచి పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. బిఎల్ఓ కాకుండా ఇతరులు ఎవరు పంపిణీ చేసిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సన్నద్ధంగా పోలీస్ యంత్రాంగం

హైదరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పోలీస్ యంత్రాంగం సన్నద్ధంగా ఉందని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో పారా మిలిటరీ ఫోర్స్ ను మోహరిస్తారని తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, విజిలెన్స్ ఏఎస్పీ నరసింహా రెడ్డి, వెస్ట్ జోన్ డీసీపీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ అపూర్వ రావు , పీఆర్ఓ దశరథం తదితరులు పాల్గొన్నారు.

# శానిటైజేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టండి


డిప్యూటీ కమిషనర్ కు కార్పొరేటర్ శ్రవణ్ వినతి



**నేటి సాక్షి, మల్కాజిగిరి:** ఓల్డ్ నేరెడీమేట్, చాణక్యపురి, ఆర్కే నగర్ ప్రాంతాల్లో శానిటైజేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిప్యూటీ కమిషనర్ సుల్తానాను కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందగర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ ఓల్డ్ నేరెడీమేట్, చాణక్య పూరి, ఆర్ కే నగర్ లలో ఆశించిన మేరకు పనులు జరగట్లేదని అన్నారు. అదే విధంగా టాక్స్ రెవెన్యూ సెక్షన్ వారు ఇష్టానుసారంగా మధ్య తరగతి వారికీ ఆస్తి పన్ను పెంచుతున్నారని, దానిని సవరించాలని కోరారు. కొన్ని సంస్థలు అడ్వర్టయిజ్మెంట్ బోర్డులు ఇష్టానుసారంగా పెడుతున్నారని, వారు నుంచి జీహెచ్ఎంసీకి రావాల్సిన డబ్బు రావడం లేదన్నారు. కార్యక్రమంలో శంకర్, సంజీవ్ పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి కృషి

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**నేటి సాక్షి, వనపర్తి:** మత్స్యకారుల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ నల్లచెరువు కట్టపై గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం పరిధిలోని మత్స్యకారుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ఈ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ మత్స్య సహకార సంఘ సభ్యులు, మత్స్యకారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భైంసా మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి

కలెక్టర్ అభిలాష అభినవ్





**నేటి సాక్షి, నిర్మల్:** భైంసా మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, అమృత్ 2.O పథకం కింద భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భైంసా మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దోహదపడుతుందని అన్నారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. వివిధ జిల్లా శాఖ అధికారులు 15 రోజుల లోపు సంబంధిత డాటా మొత్తం అందజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులందరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జి.ఐ.ఎస్ హబ్ డిటిసిపి ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్విని యాదవ్, డిటిసిపివో వరంగల్ ఆర్డీ జ్యోతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..








# మహిళలకు విటమిన్ సి మేలు అంతా ఇంతా కాదు..

## ఈ ఆహారాలను రోజూ తినాల్సిందే..!



మన శరీరానికి అవసరం అయిన అనేక పోషకాల్లో విటమిన్ సి కూడా ఒకటి. ఇది విటమిన్ల జాబితాకు చెందుతుంది. విటమిన్ సి ఉన్న ఆహారాలను తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. విటమిన్ సి మన శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే విటమిన్ సి స్త్రీలు, పురుషులకు వేర్వేరు లాభాలను అందిస్తుంది. ముఖ్యంగా స్త్రీలకు విటమిన్ సి ఎంతగానో దోహదం చేస్తుంది. స్త్రీలు కచ్చితంగా విటమిన్ సి ఉన్న ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. దీని వల్ల అనేక లాభాలను పొందవచ్చు. విటమిన్ సి నీటిలో కరిగే పోషక పదార్థం. దీన్ని శరీరం నిల్వ చేసుకోలేదు. కనుక రోజూ విటమిన్ సి అందేలా చూసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా మహిళలు విటమిన్ సి లభించేలా జాగ్రత్త పడాలి. దీని వల్ల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుంది. మహిళలు రోజూ తగినంత విటమిన్ సి లభించేలా చూసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

**చర్మ సంరక్షణకు..**

విటమిన్ సి వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. మహిళలకు రోగ నిరోధక శక్తి కాస్త తక్కువగా ఉంటుంది. కనుక వారు రోజూ విటమిన్ సి ఉన్న ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. విటమిన్ సి సరిగ్గా లభించకపోతే స్త్రీలకు డయాబెటిస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. విటమిన్ సి ఉన్న ఆహారాలను రోజూ తింటుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీని వల్ల మహిళల చర్మం సురక్షితంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. వృద్ధాప్య ఛాయలను తగ్గించుకోవచ్చు. దీని వల్ల చర్మం కాంతివంతంగా మారి మెరు-స్తుంది. గర్భిణీలు విటమిన్ సి ఉండే ఆహారాలను తింటుంటే శిశువు ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పుట్టుక లోపాలు రాకుండా జాగ్రత్త పడవచ్చు.

**రక్తహీనతకు..**

మహిళలు సహజంగానే నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. దీని వల్ల నెలసరి సమస్యలు వస్తుంటాయి. రుతుక్రమం సరిగ్గా అవదు. దీని వల్ల సంతానం కలిగే అవకాశాలు తగ్గిపోతాయి. అలాగే జీర్ణ సమస్యలు ఏర్పడుతాయి. రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. కానీ విటమిన్ సి ఉండే ఆహారాలను రోజూ తింటుంటే ఈ సమస్యలు అన్నింటికీ చెక్ పెట్టవచ్చు. అలాగే హైబీపీ తగ్గుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇక పురుషుల కన్నా స్త్రీలలోనే రక్తహీనత సమస్య ఎక్కువగా వస్తుంది. కనుక వారు విటమిన్ సి ఉండే ఆహారాలను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. విటమిన్ సి వల్ల ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో ఐరన్ లభిస్తుంది. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

**హార్మోన్, గర్భాశయ సమస్యలకు..**

విటమిన్ సి ఉండే ఆహారాలను తింటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. విటమిన్ సి వల్ల స్త్రీలలో ఈస్ట్రోజన్ స్థాయిలు పెరుగుతాయి. దీని వల్ల హార్మోన్ సమస్యలు, గర్భాశయ సమస్యలు ఉండవు. రుతుక్రమం సరిగ్గా ఉంటుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. ఇలా స్త్రీలకు విటమిన్ సి ఎంతో మేలు చేస్తుంది. కనుక వారు విటమిన్ సి ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. ఇక 13 నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న బాలికలకు రోజూ 66 మిల్లీగ్రాముల మోతాదులో విటమిన్ సి అవసరం అవుతుంది. అదే 16 నుంచి 18 ఏళ్ల యువతులకు అయితే 68 మిల్లీగ్రాములు, 18 ఏళ్ల వయ-స్సు మించిన వారికి రోజుకు 65 మిల్లీగ్రాముల మోతాదులో విటమిన్ సి అవసరం అవుతుంది. టమాటాలు, కివీలు, క్యాబేజీ, నారింజ, నిమ్మ, ఉసిరికాయలు, క్యాప్సికం, అరటి పండ్లు, అన్ని రకాల బెర్రీలు, పైనాపిల్, జామ కాయలు, బొప్పాయి, ద్రాక్ష, దానిమ్మ, పచ్చి బఠానీలు, మామిడి కాయలు వంటి ఆహారాల ద్వారా విటమిన్ సి ని అధికంగా పొందవచ్చు.

# రాగి జావ తాగితే షుగర్ లెవెల్స్ పెరుగుతాయా?..

## డయాబెటిక్ ఉన్నవాళ్లు ఎంత మోతాదులో తీసుకోవాలి?



మధుమేహంతో బాధపడేవారికి ఆహార నియమాలు చాలా కీలకం. చిరుధాన్యాలలో ముఖ్యమైన రాగులు Finger Millet పోషకాలకు, ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి. వీటితో తయారుచేసే రాగి జావ ఆరోగ్యానికి ఎంతో మంచిది అని వైద్య నిపుణులు చెబుతారు. అయితే.. షుగర్ ఉన్నవా ళ్లు రాగి జావను తాగొచ్చా ఒకవేళ తాగితే ఎంత మోతాదులో తీసుకోవాలి?.. రాగి జావతో ఇంకా ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి వంటి విషయాలు తెలుసుకుందాం

**రాగి జావ తాగితే షుగర్ లెవెల్ పెరుగుతుందా ?**

సాధారణంగా, రాగి జావ రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచదు. నిజానికి, ఇతర శుద్ధి చేసిన ధాన్యాలతో పోలిస్తే డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా మంచి పానీయం.

తక్కువ లేక మధ్యస్థ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది : రాగుల గ్లైసెమిక్ ఇండెక్స్ విలువ 54 నుండి 68 మధ్య ఉంటుంది, ఇది మధ్యస్థ పరిధిలోకి వస్తుంది. అయితే, వండిన తరువాత జావ లేక రాగి ముద్ద రూపంలో ఇది సుమారు 55 వరకు తగ్గి, తక్కువ %+×% పరిధికి దగ్గరగా ఉంటుంది. దీని అర్థం, రాగి జావలోని గ్లూకోజ్ రక్తంలోకి చాలా నెమ్మదిగా, క్రమంగా విడుదలవుతుంది.

**అధిక ఫైబర్ కంటెంట్ కలిగి ఉంటుంది**

రాగులలో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ ఆహారం జీర్ణం అయ్యే ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీనివల్ల గ్లూకోజ్ శోషణ కూడా నెమ్మదిగా జరిగి, రక్తంలో చక్కెర స్థాయిలు ఆకస్మికంగా పెరగకుండా నియంత్రణలో ఉంటాయి.

పాలీఫెనాల్స్ : రాగులలో ఉండే పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు జీర్ణ క్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి.

**డయాబెటిక్ ఉన్నవాల్లు రాగి జావను ఇలా తీసుకోండి ?**

చక్కెర, స్వీటెనర్లు వేసుకోవద్దు. జావ తయారీలో చక్కెర, బెల్లం, తేనె లేదా ఇతర కృత్రిమ స్వీటెనర్లను అస్సలు వాడకూడదు. ఇవి జావ యొక్క తక్కువ %+×% ప్రయోజనాన్ని పూర్తిగా నాశనం చేసి, రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. రాగి జావలో ఉప్పు, మజ్జిగ లేదా పెరుగు కలిపి తీసుకోవడం ఉత్తమం. పెరుగు లేక మజ్జిగలో ఉండే ప్రోటీన్ మరియు కొవ్వు జావ యొక్క గ్లైసెమిక్ ప్రభావాన్ని మరింత తగ్గిస్తుంది. ఉదయం అల్పాహారంలో ఒక కప్పు అంటి సుమారు 150-200 మి.లీ మాత్రమే తీసుకోవాలి. ఎక్కువ మోతాదులో తీసుకుంటే కార్బోహైడ్రేట్ శాతం ఎక్కువై షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం ఉంది.

రాగి జావతో పాటు లేదా దానిలో సన్నగా తరిగిన ఉల్లిపాయలు, కొత్తిమీర, వంటివి కలపడం మంచిది. ఇది పోషకాల సమతుల్యతను పెంచి, సంతృప్తిని ఇస్తుంది మరియు గ్లూకోజ్ శోషణను మరింత నెమ్మదిస్తుంది.

సూచన : రాగుల్లో కూడా కార్బోహైడ్రేట్లు ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి రోజుకు ఒక గ్లాసు చొప్పున తీసుకుంటే సరిపోతుంది. రాగి జావ డయాబెటిస్ ఉన్నవారికి దివ్య ఔషధం వలె పనిచేస్తుంది. దానిలోని తక్కువ లేక మధ్యస్థ GI మరియు అధిక ఫైబర్ కారణంగా ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది. అయితే, చక్కెర కలపకుండా, సరైన మోతాదులో, మజ్జిగ లేదా పెరుగు వంటి ప్రోటీన్-రిచ్ ఆహారాలతో కలిపి తీసుకోవడం ద్వారా దీని పూర్తి ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# శరీరంలో రక్త సరఫరా సరిగ్గా లేకపోతే కనిపించే లక్షణాలు ఇవే.. ఈ ఆహారాలను తినాలి..!

మన శరీరంలో అన్ని భాగాలకు, కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా రవాణా అయ్యేందుకు గాను రక్త సరఫరా వ్యవస్థ నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటుంది. రక్త సరఫరా సరిగ్గా ఉంటేనే అన్ని భాగాలకు పోషకాలు, ఆక్సిజన్ లభిస్తాయి. దీంతో మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే కొన్ని రకాల కారణాల వల్ల కొందరిలో రక్త సరఫరా సరిగ్గా ఉండదు. దీంతో పలు వ్యాధులు వస్తుంటాయి. పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ అనే వ్యాధి ఉన్నవారిలో, డయాబెటిస్ ఉన్నా, అధికంగా బరువు ఉన్నవారిలో, పొగ తాగేవారిలో, డీప్ వీన్ త్రాంబోసిస్ (డీవీటీ) అనే సమస్య ఉన్నవారిలో, క్రానిక్ వీనస్ ఇన్‌సఫిషియెన్సీ (సీవీఐ) అనే సమస్య ఉన్నవారిలో రక్త సరఫరా సరిగ్గా ఉండదు. అలాగే నిత్యం గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేసేవారు, బీపీ, కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారిలో కూడా రక్త సరఫరా సక్రమంగా ఉండదు.

**రక్త సరిగ్గా లేకపోతే కనిపించే లక్షణాలు..**


రక్త సరఫరా సరిగ్గా లేకపోతే మన శరీరం పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. చేతులు, పాదాల్లో స్పర్శ లేనట్లు అనిపిస్తుంది. కొన్ని సార్లు ఆయా భాగాల్లో సూదులతో గుచ్చినట్లు కూడా అనిపిస్తుంది. పాదాలు, మడమలు వాపులకు గురవుతాయి. వేలితో నొక్కితే సొట్ట పడుతుంది. తరచూ కండరాల నొప్పులు ఉంటాయి. ముఖ్యంగా రాత్రి పూట కాలి పిక్కలు తరచూ పట్టుకుపోతుంటాయి. రక్త సరఫరా సక్రమంగా లేనివారి శరీరం మొత్తం పాలిపోయినట్లు కనిపిస్తుంది. కళ ఉండదు. గాయాలు, పుండ్లు నెమ్మదిగా మానుతాయి. తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. జుట్టు రాలిపోతుంది. కాళ్లు, చేతులపై ఉండే వెంట్రుకలు కూడా బాగా రాలిపోతుంటాయి. ఇవన్నీ శరీరంలో రక్త సరఫరా సక్రమంగా జరగడం లేదని తెలియజేసే లక్షణాలు.

**ప్రాణాంతకం కావచ్చు..**

శరీరంలో రక్త సరఫరా సక్రమంగా సరిగ్గా ఉండకపోతే దీర్ఘకాలంలో పలు అనారోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడే ప్రమాదం ఉంటుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ వస్తుంది. సాధారణంగా దీన్ని కనిపెట్టలేరు. కానీ పైన తెలిపిన లక్షణాలు కనిపిస్తే మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఏదైనా సమస్య ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. రక్త సరఫరా సక్రమంగా లేని వారికి డాక్టర్లు మందులను సూచిస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే రోజూ తప్పనిసరిగా 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. నిద్రపోవాలి. రోజుకు తగినంత మోతాదులో నీళ్లను కూడా తాగాల్సి ఉంటుంది. అలాగే ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. దీని వల్ల ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.

**ఈ ఆహారాలను తినాలి..**

రక్త సరఫరా సక్రమంగా లేని వారు కచ్చితమైన డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. దీంతో ప్రాణాంతక పరిస్థితులు రాకుండా నివారించవచ్చు. ముఖ్యంగా బీట్ రూట్, పాలకూర, చేపలు, వాల్ నట్స్, అవిసె గింజలు వంటి ఆహారాలను తింటుండాలి. వీటిల్లో అనేక సమ్మేళనాలతోపాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. అలాగే ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉండే స్ట్రాబెర్రీలు, క్రాన్ బెర్రీలు, రాస్ప్ బెర్రీలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. సిట్రస్ జాతికి చెందిన నిమ్మ, నారింజ వంటి పండ్లు కూడా మేలు చేస్తాయి. డార్క్ చాక్లెట్, వెల్లుల్లి, క్యాప్సికం, పసుపు వంటి ఆహారాలను తింటున్నా కూడా సమస్య తగ్గుతుంది. ఇలా రక్త సరఫరాను మెరుగు పరుచుకుని గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.



# అసలు ఎలక్ట్రోలైట్స్ అంటే ఏమిటి..?

## వీటి వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..? ఎలా తీసుకోవాలి..?

మనం ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు కలిగిన ఆహారాలను రోజూ తీసుకోవాలన్న విషయం అందరికీ తెలిసిందే. పోషకాలు అంటే విటమిన్లు, మినరల్స్, ప్రోటీన్లు, కొవ్వులు, పిండి పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర సమ్మేళనాలు ఈ కోవకు చెందుతాయి. అయితే వీటిల్లో మినరల్స్‌నే ఎలక్ట్రోలైట్స్ అని కూడా పిలుస్తారు. ఇవి మన శరీరంలో అనేక జీవక్రియలను సరిగ్గా నిర్వహించేందుకు సహాయం చేస్తాయి. ఎలక్ట్రోలైట్స్ మనకు ఆహారాలు, ద్రవాల ద్వారా లభిస్తాయి. ఇవి మనం విసర్జించే చెమట, మూత్రం ద్వారా బయటకు పోతుంటాయి. కనుక ఎప్పటికప్పుడు మన శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యంగా ఉండాలి. అప్పుడే మన శరీరం అన్ని క్రియలను సక్రమంగా నిర్వహిస్తుంది.

**ఎలక్ట్రోలైట్స్ వల్ల కలిగే లాభాలు..**

ఎలక్ట్రోలైట్స్ మన శరీరంలో అనేక విధులను నిర్వర్తిస్తాయి. ద్రవాలను సమతుల్యంలో ఉంచేందుకు సహాయం చేస్తాయి. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా రక్షిస్తాయి. దీని వల్ల కణాలకు ఎప్పటికప్పుడు శక్తి లభిస్తుంది. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. మెదడు యాక్టివ్‌గా ఉంటుంది. కండరాలు సక్రమంగా పనిచేస్తాయి. గుండె సరైన రీతిలో కొట్టుకుంటుంది. ఎలక్ట్రోలైట్స్ వల్ల శరీరంలో పీహెచ్ స్థాయిలు సక్రమంగా ఉంటాయి. అలాగే బీపీ నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కణాలకు పోషకాలను అందించేందుకు కూడా ఎలక్ట్రోలైట్స్ సహాయం చేస్తాయి. శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను బయటకు పంపించడంలో ఎలక్ట్రోలైట్స్ కీలకపాత్ర పోషిస్తాయి. దీంతో శరీరం అంతర్గతంగా శుభ్రంగా ఉంటుంది. దెబ్బ తిన్న కణజాలాలకు మరమ్మత్తులను నిర్వహించడంలోనూ ఎలక్ట్రోలైట్స్ కీలకంగా పనిచేస్తాయి. ఇలా ఎలక్ట్రోలైట్స్ మన శరీరంలో అనేక విధులను నిర్వర్తిస్తాయి.

**ఎలక్ట్రోలైట్స్ జాబితాలో ఉన్నవి ఇవే..**

సోడియం, పొటాషియం, క్లోరైడ్, క్యాల్షియం, మెగ్నిషియం, బైకార్బొనేట్ వంటి మినరల్స్, సమ్మేళనాలను ఎలక్ట్రోలైట్స్ గా పిలుస్తారు. ఇవి మనకు ఘనాహారాలు, ద్రవాహారాల ద్వారా లభిస్తాయి. సాధారణంగా శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువగా చేసేవారు, క్రీడాకారులకు చెమట అధికంగా వస్తుంటుంది. వారి శరీరం ఎలక్ట్రోలైట్స్ ను త్వరగా కోల్పోతుంది. కనుక వారు నీళ్లతోపాటు ఎలక్ట్రోలైట్స్ ఉండే పానీయాలను ఎక్కువగా తాగుతుంటారు. క్రీడాకారులు వివిధ రకాల రంగుల్లో ఉండే పానీయాలను తాగడం మీరు చూసే ఉంటారు. అవి చక్కెర, ఎలక్ట్రోలైట్స్ నిండి ఉండే పానీయాలు. వాటిని తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభించి మళ్లీ క్రీడల్లో చురుగ్గా పాల్గొంటారు. అలాగే శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ ను తిరిగి పొందుతుంది. దీని వల్ల నీరసం, అలసట రాకుండా ఉంటాయి. ఇలా ఎలక్ట్రోలైట్స్ పనిచేస్తాయి.

**ఎలక్ట్రోలైట్స్ వాటర్ తయారీ ఇలా..**

అయితే ఎలక్ట్రోలైట్స్ వాటర్‌ను మనం ఇంట్లోనూ తయారు చేసుకోవచ్చు. అందుకు గాను 250 ఎంఎల్ మోతాదులో నీటిని తీసుకోవాల్సి ఉంటుంది. అందులో పావు టీస్పూన్ ఉప్పు, పావు కప్పు నిమ్మరసం, ఒకటిన్నర కప్పుల కొబ్బరి నీళ్లు, 2 కప్పుల చల్లని నీరు కలపాలి. అన్నింటినీ బాగా కలిపి అనంతరం ఆ నీళ్లను థర్మల్ ప్రూఫ్ బాటిల్‌లో పోసి నిల్వ చేసుకోవాలి. దీంతో బయటకు వెళ్లినప్పుడు ఆ బాటిల్‌ను వెంట తీసుకెళ్లాలి. మీకు బాగా దాహంగా ఉన్నా లేదా శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసినా ఆ నీళ్లను తాగవచ్చు. దీంతో శరీరానికి ఎప్పుడూ ఎలక్ట్రోలైట్స్‌ను అందించేందుకు వీలుంటుంది. అలాగే తరచూ డీహైడ్రేషన్ బారిన పడేవారు కూడా ఈ నీళ్లను తయారు చేసుకుని ఎప్పుడంటే అప్పుడు తాగవచ్చు. ఈ విధంగా ఎలక్ట్రోలైట్స్ ను మనం సులభంగా పొందవచ్చు. అయితే ఇలా తయారు చేయడం వీలు కానప్పుడు తక్షణమే శక్తిని, ఎలక్ట్రోలైట్స్ ను పొందాలంటే ఏదైనా పండ్ల రసం సేవించవచ్చు. లేదా కొబ్బరినీళ్లను తాగవచ్చు. దీంతో శరీరానికి తక్షణమే శక్తి, ఎలక్ట్రోలైట్స్ లభిస్తాయి. దీని వల్ల ఉత్సాహంగా ఉంటారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా సురక్షితంగా ఉండవచ్చు.

# మొదలు కాబోతున్న టీ20 సిరీస్



భారత్ – ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగుతోంది. ఇప్పటికే భారత్ రెండింటిలో ఓడిపోయి సిరీస్ వదులుకుంది. శనివారం ఆఖరి వన్డే ఆడబోతోంది. దీని త రువాత, రెండు జట్ల మధ్య టీ20 సిరీస్ కూడా జరగనుంది. భారత్–ఆస్ట్రేలియా మధ్య టీ20 సిరీస్ అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో జరిగే మొదటి మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. టీ20 సిరీస్‌లో భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్ కోసం కొంతమంది ఆటగాళ్ళు వన్డే సిరీస్ తర్వాతే టీ20 జట్టులో భాగమవుతారు. మిగిలిన ఆటగాళ్లు టీ20 సిరీస్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాకు చేరుకున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత వన్డే జట్టుకు రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు జరిగాయి. టీమ్ ఇండియా రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయింది. ఆస్ట్రేలియా ఈ సిరీస్‌లో 2–0 తో ఆధిక్యంలో ఉంది. వన్డే సిరీస్‌లో చివరి మూడవ మ్యాచ్ సిడ్నీలో శనివారం జరగనుంది. కెప్టెన్‌గా తొలి టెస్టు సిరీస్‌లో మంచి ఆటతీరుతో ఆకట్టుకున్న శుభ్‌మన్‌గిల్ వన్డే కెప్టెన్‌గా ప్రూవ్ చేసుకోలేకపోయాడు. జరిగిన రెండు మ్యాచ్‌లలో మొదటి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓడిపోయారు. టాప్ ఆర్డర్ మొత్తం ఫెయిల్ అయ్యింది. రెండో మ్యాచ్‌లో బ్యాటింగ్ బౌలింగ్ ఫర్వాలేదనిపించినా ఫీల్డింగ్ లోపాలు కారణంగా మ్యాచ్‌ను జారవిడుచుకున్నారు. రెండు మ్యాచ్‌లలో కూడా కోహ్లీ పరుగులు చేయకుండానే పెవిలియన్ బాటపట్టాడు. మూడో మ్యాచ్‌లో గెలిచి ఆత్మవిశ్వాసంతో టీ 20 మ్యాచ్ సిరీస్ ఆడాలని టీమిండియా చూస్తోంది. అంతే కాకుండా వన్డే సిరీస్ క్లీన్ స్వీప్ కాకుండా గెలిచేందుకు ప్లాన్‌లు వేస్తోంది.

**భారత జట్టు**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజు సామ్సన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్.

**ఆస్ట్రేలియా జట్టు**

మిచ్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్‌షుయిస్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), మాథ్యూ కుహ్నెమన్, మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.



## అందరి దృష్టి కోహ్లీ పైనే..

భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ సిరీస్‌లో చివరి వన్డే మ్యాచ్ కోసం టీమిండియా సిడ్నీ చేరుకుంది. ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి మరోసారి టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పైనే ఉంది. ఎందుకంటే, గత రెండు వన్డేల్లో కోహ్లీ పరుగుల ఖాతా తెరవకుండానే డకౌట్ అయ్యాడు. ఒకవేళ సిడ్నీలో జరిగే మూడవ వన్డేలో కూడా విరాట్ సున్నా పరుగులకే ఔటైతే, అనవసర రికార్డును తన పేరు మీద లిఖించుకునే ప్రమాదం ఉంది. భారత్–ఆస్ట్రేలియా సిరీస్‌లో విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు ఖాతా తెరవలేకపోయాడు. పెర్త్, ఆడిలైడ్ వన్డేలలో అతను సున్నా పరుగులకే ఔటయ్యాడు. ఒకవేళ విరాట్ కోహ్లీ సిడ్నీలో కూడా సున్నా పరుగులకే ఔటైతే, వన్డే క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు సార్లు సున్నా పరుగులకే ఔటైన ఆరో భారత బ్యాట్స్‌మెన్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో ఇప్పటికే సచిన్ టెండూల్కర్, సూర్యకుమార్ యాదవ్, అనిల్ కుంబ్లే, జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ వంటి దిగ్గజాలు ఉన్నారు. వన్డే క్రికెట్ చరిత్రలో ఏ భారత ఆటగాడు కూడా ఒకే సిరీస్‌లో వరుసగా మూడు సార్లు డకౌట్లు అయిన దాఖలాలు లేవు. ఒకవేళ సిడ్నీలో విరాట్ కోహ్లీ సున్నా పరుగులకే ఔటైతే, ఒకే వన్డే సిరీస్‌లో వరుసగా మూడు డకౌట్లు సాధించిన తొలి భారత ఆటగాడిగా చెత్త రికార్డును తన పేరిట లిఖించుకుంటాడు. విరాట్ కోహ్లీ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో మునుపటి ప్రదర్శన కూడా అంతగా బాగోలేదు. ఇది కోహ్లీ అభిమానులకు కాస్త ఆందోళన కలిగిస్తోంది. కోహ్లీ సిడ్నీలో ఆడిన 7 వన్డే మ్యాచ్‌లలో కేవలం 146 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 25 కంటే తక్కువగా ఉంది. ఈ పేలవమైన గణాంకాలు మూడో వన్డేపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత రెండు మ్యాచ్‌లలో కోహ్లీ రెండు వేర్వేరు బంతులకు ఔటయ్యాడు. బయటకు వెళ్తున్న బంతికి, అలాగే లోపలికి వస్తున్న బంతిని కూడా అర్థం చేసుకోలేక వికెట్ కోల్పోయాడు. వన్డే క్రికెట్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సున్నా పరుగులకు ఔటైన ఆటగాళ్ల జాబితాలో పలువురు దిగ్గజాల పేర్లు ఉన్నాయి. సచిన్ టెండూల్కర్ (భారత్), రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా), టామ్ లాథమ్ (న్యూజిలాండ్), లాన్స్ క్లూజ్నర్ (దక్షిణాఫ్రికా), సూర్యకుమార్ యాదవ్ (భారత్), షోయబ్ మాలిక్ (పాకిస్థాన్) వంటి గొప్ప ఆటగాళ్లు కూడా ఈ డకౌట్ హ్యాట్రిక్‌ను నమోదు చేశారు.



## వైడ్ బాల్స్‌పై కొత్త రూల్

క్రికెట్‌లో బౌలర్లు, బ్యాట్స్‌మెన్‌లకు మరింత బ్యాలెన్స్ తీసుకురావడానికి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఎప్పటికప్పుడు కొత్త నిబంధనలను ప్రవేశపెడుతోంది. తాజాగా, వైడ్ బాల్ నియమంలో ఒక కీలక మార్పు తీసుకొచ్చింది. ఈ కొత్త నిబంధన ప్రకారం.. ఇప్పుడు లెగ్ సైడ్ వైపు వెళ్లే ప్రతి బంతిని వైడ్‌గా ప్రకటించరు. ఈ మార్పు బౌలర్లకు కొంచెం ఉ పశమనం కలిగించనుంది. క్రికెట్ ఫార్మాట్‌లలో వైడ్ బాల్ నియమం బౌలర్‌లకు కఠినంగా ఉండేది. ముఖ్యంగా లెగ్ సైడ్ బయటకు వెళ్లే బంతులు చాలా వరకు వైడ్‌గా ప్రకటించబడేవి. కానీ ఇప్పుడు ఆ నిబంధన మారింది. గతంలో బ్యాట్స్‌మెన్ ఆఫ్ స్టంప్‌కు వెలుపల ఉండేలా ఒక గైడ్‌లైన్ ఉండేది. దాని ప్రకారం అంపైర్ వైడ్ నిర్ణయం తీసుకునేవారు. ఇప్పుడు అలాంటిదే ఒక గైడ్‌లైన్‌ను బ్యాట్స్‌మెన్ లెగ్ సైడ్ వైపు కూడా ఏర్పాటు చేశారు. బంతి ఈ లెగ్ సైడ్ గైడ్‌లైన్ లోపల ఉంటే, అది వైడ్‌గా పరిగణించబడదు. గైడ్‌లైన్‌కు వెలుపల వెళ్లే బంతులను మాత్రమే వైడ్‌గా ప్రకటిస్తారు. బ్యాట్స్‌మెన్ క్రీజ్‌లో కదులుతూ బౌలర్‌ను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేసినప్పుడు, బౌలర్ విసిరిన బంతి లెగ్ సైడ్ వైడ్ అవుతుండేది. ఈ కొత్త నియమం ద్వారా బౌలర్‌లు అలాంటి వైడ్ బాల్స్ నుంచి కాస్త ఉపశమనం పొందనున్నారు. వన్డే క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్‌లకు పరుగులు చేయడం కష్టంగా మారుతుండటానికి రెండు కొత్త బంతుల నియమం కూడా ఒక కారణం. ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో 34 ఓవర్ల వరకు రెండు కొత్త బంతులతో ఆడతారు. ఆ తరువాత మిగిలిన 16 ఓవర్లకు (డెత్ ఓవర్స్) ఒకే బంతిని ఉపయోగిస్తారు. గతంలో మ్యాచ్ మొత్తానికి ఒకే బంతిని వాడేవారు. దీనివల్ల బంతి పాతబడి రివర్స్ స్వింగ్ అయ్యే అవకాశం ఉండేది. కానీ, రెండు కొత్త బంతుల వల్ల 34 ఓవర్ల వరకు రివర్స్ స్వింగ్ రావడం కష్టమవుతోంది. ఇది డెత్ ఓవర్లలో బౌలర్‌లకు కొంత ఇబ్బంది కలిగిస్తుంది. బౌండరీ వద్ద క్యాచ్‌లు పట్టే సమయంలో ఉన్న నియమంలో కూడా ఐసీసీ మార్పు చేసింది. ఫీల్డర్ బౌండరీ వెలుపల నుంచి బంతితో సంబంధం కలిగి ఉంటే ఆ క్యాచ్ చెల్లదు. ఫీల్డర్ బౌండరీ వెలుపల ఉన్నప్పటికీ, బంతిని ఒకసారి మాత్రమే బౌండరీ లోపలికి ఎగరవేసి, ఆ తరువాత లోపలికి వచ్చి క్యాచ్ అందుకోవచ్చు. అయితే, ఈ ప్రక్రియలో బంతితో ఫీల్డర్ శరీరానికి రెండోసారి టచ్ అయితే అది బౌండరీగా పరిగణించబడుతుంది. ఈ నియమం ద్వారా క్యాచ్‌లు పట్టడంలో క్లారిటీ పెరుగుతుంది.

## స్మృతి మంధానా సెంచరీతో రికార్డుల మోత

భారత మహిళల క్రికెట్ జట్టు ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌లో మూడు ఓటముల తరువాత విజయం సాధించింది. డి.వై పాటిల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన గ్రూప్ స్టేజీ మ్యాచులో న్యూజిలాండ్‌పై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ స్మృతి మంధానా సెంచరీతో చెలరేగి పలు రికార్డులు తన పేరిట లిఖించుకుంది. మంధానా 95 బంతుల్లో 109 పరుగులు చేసి 10 ఫోర్లు, 4 సిక్సర్లు బాదింది. ఈ ఇన్నింగ్స్‌తో స్మృతి మహిళల వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది. ఆమెతో పాటు మరో ఓపెనర్ ప్రతీకా రావల్ సెంచరీ ఇన్నింగ్స్‌లతో టీమ్ ఇండియా సెమీ స్ వైపు అడుగులు వేసింది. స్మృతి మంధానా ఈ అద్భుతమైన సెంచరీతో పలు రికార్డులు సాధించింది. తన వన్డే కెరీర్‌లో స్మృతి మంధానా 14వ సెంచరీ సాధించింది. దీంతో మంధానా న్యూజిలాండ్ సూజీ బేట్స్ (13 సెంచరీలు)ను అధిగమించి ఆస్ట్రేలియా బ్యాటర్ మెగ్ లానింగ్ (15 సెంచరీలు) తర్వాత రెండో స్థానానికి చేరుకుంది. అంతర్జాతీయ క్రికెట్ ఫార్మాట్‌లలో స్మృతి మంధానాకు (టెస్ట్, వన్డే, టీ20) మొత్తం 17వ సెంచరీ ఇది. ఈ ఘనతతో ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో సెంచరీల పరంగా మెగ్ లానింగ్‌తో సమానంగా నిలిచింది. ప్రపంచ కప్ 2025లో ఇది మొదటి సెంచరీ, కాగా మొత్తం ప్రపంచ కప్‌లలో స్మృతి మంధానాకు ఇది మూడో సెంచరీ. ఈ సెంచరీతో వరల్డ్ కప్ శతకాలలో ఆమె భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో సమానంగా నిలిచింది. మంధానా తన ఓపెనింగ్ భాగస్వామి ప్రతీకా రావల్‌తో కలిసి 212 పరుగులు జోడించి మహిళల ప్రపంచ కప్‌లో భారత్ తరపున అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం సైతం నెలకొల్పింది. ఈ ఏడాది స్మృతి మంధానా ఇప్పటివరకు 29 సిక్సర్లు కొట్టింది. ఆమె 2017లో 28 సిక్సర్లు కొట్టిన దక్షిణాఫ్రికాకు చెందిన లిజెల్ లీ రికార్డును బద్దలు కొట్టింది.





## భారీ రికార్డుకు చేరువలో రోహిత్

భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లలో ఓటమి పాలైన టీమిండియా సిరీస్‌ను కోల్పోయింది. సిడ్నీలో జరిగే చివరి వన్డే మ్యాచ్‌లో ఓటమి నుంచి తప్పించుకొని, కనీసం పరువు నిలబెట్టుకోవాలని భారత్ చూస్తోంది. ఈ కీలక మ్యాచ్‌లో అందరి దృష్టి టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పైనే ఉంది. అడిలైడ్ వన్డేలో 73 పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చిన రోహిత్, సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ ఒక భారీ రికార్డును కూడా తన పేరిట లిఖించుకునే అవకాశం ఉంది. రోహిత్ శర్మ గత మ్యాచ్‌లో 73 పరుగుల ఇన్నింగ్స్‌తో ఫామ్‌లోకి రావడంతో, సిడ్నీలో అతడి నుంచి అభిమానులు పెద్ద ఇన్నింగ్స్ ఆశిస్తున్నారు. సిడ్నీ మైదానంలో రోహిత్ శర్మ ఇప్పటికే 9 సిక్సులు కొట్టాడు. శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య కూడా వన్డేల్లో ఈ మైదానంలో 9 సిక్సులు సాధించాడు. రోహిత్ శర్మ ఈ చివరి వన్డేలో కేవలం ఒక సిక్స్ కొడితే, సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో వన్డేలలో అత్యధిక సిక్సులు కొట్టిన ఆసియా క్రికెటర్‌గా అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకుంటాడు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో రోహిత్ శర్మ వన్డేల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. అందుకే ఈ మైదానం రోహిత్‌కు బాగా కలిసొచ్చిందని చెప్పవచ్చు. రోహిత్ ఈ మైదానంలో ఆడిన 5 వన్డే మ్యాచ్‌లలో ఏకంగా 333 పరుగులు సాధించాడు. అతని బ్యాటింగ్ సగటు 66.60 గా ఉంది. ఇందులో ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. సిడ్నీలో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మనే. ఈ జాబితాలో రోహిత్ తర్వాత సచిన్ టెండూల్కర్ 52కు పైగా సగటుతో 315 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ సిడ్నీలో అద్భుతంగా రాణిస్తే, విరాట్ కోహ్లీ రికార్డు మాత్రం ఇక్కడ పేలవంగా ఉంది. విరాట్ కోహ్లీ ఈ మైదానంలో ఆడిన 7 మ్యాచ్‌లలో కేవలం 24.33 సగటుతో 146 పరుగులు మాత్రమే చేశాడు. ఇక్కడ అతను ఒకే ఒక్క హాఫ్ సెంచరీని నమోదు చేయగలిగాడు. ముఖ్యంగా ఈ సిరీస్‌లో కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌లలో సున్నా పరుగులకే ఔటయ్యాడు. ఈ ఫామ్ సమస్య కారణంగా సిడ్నీలో కోహ్లీ ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాలి. సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌లలో ఓడిపోయిన భారత్, చివరి వన్డే గెలిచి కనీసం పరువు నిలబెట్టుకోవాలని చూస్తోంది. ఈ మ్యాచ్‌లో కూడా భారత్ ఓడితే, ఆస్ట్రేలియా సిరీస్‌ను 3–0తో వైట్‌వాష్ చేస్తుంది. ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లలో ఆస్ట్రేలియా ఇంతకుముందు భారత్‌ను క్లీన్ స్వీప్ చేయలేదు. సిడ్నీలో భారత్ రికార్డు కూడా ఆందోళన కలిగిస్తోంది. ఈ మైదానంలో భారత్, ఆస్ట్రేలియాతో ఆడిన 19 వన్డే మ్యాచ్‌లలో కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. ఈ గణాంకాలు ఆఖరి మ్యాచ్‌లో ఒత్తిడిని పెంచుతున్నాయి.

## ఆస్ట్రేలియా జట్టులో అనూహ్యంగా కీలక మార్పులు

### కీలక ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చే అవకాశం

భారత్‌తో జరగబోయే చివరి వన్డే మ్యాచ్, తదుపరి టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టులో అనూహ్యంగా కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా యాషెస్ సిరీస్ సన్నాహాల కోసం కొందరు కీలక ఆటగాళ్లకు విశ్రాంతి ఇవ్వడంతో ఈ మార్పులు అనివార్యమయ్యాయి. ఈ మార్పుల మధ్య స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ తిరిగి జట్టులోకి రావడంతో భారత్‌కు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఇంగ్లాండ్‌తో నవంబర్ 21 నుంచి ప్రారంభమయ్యే యాషెస్ టెస్ట్ సిరీస్‌కు సిద్ధమయ్యేందుకు ఆస్ట్రేలియా జట్టు యాజమాన్యం కీలక ఆటగాళ్లను షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లు ఆడాలని సూచించింది. ఈ వ్యూహంలో భాగంగానే మార్నస్ లబుషేన్ చివరి వన్డేకు ముందే జట్టు నుంచి వైదొలిగాడు. జోష్ హేజిల్‌వుడ్ (మొదటి 2 టీ20 మ్యాచ్‌లు), షాన్ అబాట్ (మొదటి 3 టీ20 మ్యాచ్‌లు) కూడా తమ నిర్ణీత మ్యాచ్‌లు ఆడిన తర్వాత టెస్ట్ క్రికెట్ సన్నాహాల కోసం టీ20 జట్టు నుండి విరామం తీసుకుంటారు. మణికట్టు గాయం కారణంగా సెప్టెంబర్‌లో



న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు దూరమైన ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ పూర్తిగా కోలుకున్నాడు. భారత్‌తో జరిగే టీ20 సిరీస్‌లోని చివరి మూడు మ్యాచ్‌లలో అతను జట్టులో భాగం కానున్నాడు. దీంతో పాటు పశ్చిమ ఆస్ట్రేలియాకు చెందిన యువ ఫాస్ట్ బౌలర్ మహ్లీ బియర్డ్‌మ్యాన్‌కు టీ20 జట్టులో చోటు దక్కింది. అది అతని అంతర్జాతీయ అరంగేట్రంగా నిలిచే అవకాశం ఉంది. మాక్స్‌వెల్‌తో పాటు బెన్ ద్వార్షుయిస్, జోష్ ఫిలిప్, మహ్లీ బియర్డ్‌మ్యాన్ టీ20 స్క్వాడ్‌లో చేర్చబడ్డారు. వన్డే జట్టులో మార్పులు: లబుషేన్ నిష్క్రమ–ణతో, జాక్ ఎడ్వర్డ్స్, మ్యాట్ కుహ్నెమన్‌లను వన్డే జట్టులోకి తీసుకున్నారు. సిడ్నీలో జరిగే చివరి వన్డే మ్యాచ్ కోసం జోష్ ఇంగ్లిస్ తిరిగి వచ్చే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో మాక్స్‌వెల్ స్థానంలో ఆడిన జోష్ ఫిలిప్ ఈ టీ20 సిరీస్‌లో కూడా జట్టులో ఉన్నాడు. బెన్ ద్వార్షుయిస్ నాలుగో, ఐదో టీ20 మ్యాచ్‌లకు జట్టులో చేరతాడు. పాట్ కమిన్స్ వెన్నునొప్పి, కామెరాన్ గ్రీన్ శస్త్రచికిత్స తర్వాత నెమ్మదిగా కోలుకుంటున్న నేపథ్యంలో షాన్ అబాట్, మైఖేల్ నెసర్, బ్రెండన్ డోగెట్ వంటి ఫాస్ట్ బౌలర్లను ఆస్ట్రేలియా తమ బౌలింగ్‌ను బలోపేతం చేసుకోవడానికి సిద్ధం చేస్తోంది.

భారత్‌తో చివరి వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కేరీ, కూపర్ కాన్లీ, జాక్ ఎడ్వర్డ్స్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్ (వికెట్ కీపర్), మ్యాట్ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.



# రాజమౌళి-మహేశ్ బాబుల మూవీ

## మ్యూజిక్ సెషన్ మొదలయ్యిందన్న కాలభైరవ

ఎస్ఎస్ఎంబి 29 ప్రస్తుతం భారతీయ సినీ ఇండస్ట్రీలో క్రేజీ ప్రాజెక్ట్. మహేశ్‌బాబు కథానాయకుడిగా అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీకి సంబంధించి ఎప్పుడెప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు కాల భైరవ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆయన స్వరాలు సమకూర్చిన 'మోగ్లీ' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించి అప్‌డేట్‌ను ఇచ్చారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి సంగీత కార్యక్రమాలు మొదలైనట్లు తెలిపారు. నాన్నగారి సినిమాల్లో వర్క్ ఉంటే, కచ్చితంగా చెబుతారు. ముఖ్యంగా రికార్డింగ్ సెషన్స్‌కు వెళ్తా. ఎస్ఎస్ఎంబి 29కు సంబంధించి కూడా మ్యూజిక్ పనులు ఇటీవల మొదలయ్యాయి. నేను కూడా అందులో భాగమయ్యా అని అన్నారు. దీంతో మహేశ్ అభిమానులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ మూవీకి సంబంధించి అసలైన అప్‌డేట్ నవంబరులో రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టైటిల్‌ను వెల్లడించడంతో పాటు, ఓ వీడియోను కూడా విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులను కూడా పూర్తి చేశారట. హైదరాబాద్ వేదికగా ప్రెస్‌మీట్ లేదా ఈవెంట్‌ను నిర్వహించి వీడియోను విడుదల చేయనున్నారు. అప్పుడే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం అనువైన వేదిక కోసం చిత్ర బృందం శోధన మొదలు పెట్టింది. నెలాఖరులోగా దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. వారణాశి నేపథ్యంగా సాగే కథతో రాజమౌళి దీన్ని తీర్చిదిద్దుతున్నారు.

# ఓటిటిలోకి వచ్చేస్తున్న ఇడ్లీకొట్టు




ధనుష్ , నిత్యా మేనన్ జంటగా నటించిన చిత్రం 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబరు 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తన వ్యక్తిత్వం కోసం ఉద్యోగాన్ని వదిలి.. తండ్రి వారసత్వంగా ఇడ్లీ కొట్టు నడిపే సాధారణ వ్యక్తి పాత్రలో ధనుష్ కనిపించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందడం, విజయవంతమైన 'తిరు' తర్వాత ధనుష్, నిత్యామేనన్ కలిసి నటించడంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే, ఆ స్థాయి వినోదాన్ని మాత్రం అందించలేకపోయింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. అక్టోబరు 29వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ పోస్టర్‌ను పంచుకుంది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా?శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది?మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి?మీరాతో అతని పెళ్లి జరిగిందా? అన్నది చిత్ర కథ.



# శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. 'ఉప్పెన' ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎలాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు. దీంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# బాలయ్యతో గోపీచంద్ మలినేని మూవీ

## నవంబర్ 7న పూజా కార్యక్రమాలతో మొదలు



బాలయ్యకు వీరసింహ రెడ్డి వంటి సూపర్ హిట్ సినిమాను అందించిన గోపీచంద్ మలినేనితో మరో సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. రాయలసీమ నేపథ్యంలో వీరసింహ రెడ్డితో సూపర్ హిట్ ఇచ్చిన గోపీచంద్ మలినేని ఈ సారి సరికొత్త ప్రయోగానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాపై ఇప్పటి నుండి అభిమానుల్లో అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఈ పవర్ఫుల్ కాంబోను అత్యంత భారీ బడ్జెట్ పై వృద్ధి సినిమాస్ బ్యానర్ లో సతీష్ కిలారు నిర్మించనున్నారు. ఎన్‌బికె111 టైటిల్ తో తెరకెక్కుస్తున్న ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది. నవంబరు 7 తారీఖున ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో షూటింగ్ స్టార్ట్ చేయ-ంబోతున్నారు. మాస్ యాక్షన్ అంశాలతో పాటు సినిమా రెండు వేరు వేరు కాలాలకు చెందిన హిస్టారికల్ స్టోరీ అని చరిత్రను.. వర్తమానాన్ని ముడిపెడుతూ ఎపిక్ స్టోరీని రెడీ చేసినట్టు తెలుస్తోంది. ఒకరకంగా టైమ్ ట్రావెల్ లాంటి కథలా ఉంటుందని బాలయ్యను మునుపెన్నడు చూడని విధంగా పవర్ఫుల్ గా ఉండబోతుందట అందుకు తగ్గట్టే దర్శకుడు కొన్ని రోజుల క్రితం మొరాకోలో అనౌన్స్‌మెంట్ షూటింగ్ కూడా ఫినిష్ చేసాడు దర్శకుడు గోపీచంద్. టెక్నికల్ టీమ్ విషయంలోను ఈ సారి ఎక్కడ కంప్రమైజ్ కావడం లేదు మేకర్స్. ఈ సినిమాకు సీనిమాటోగ్రాఫర్ గా కాంతార కు పని చేసిన అర్వింద్ కశ్యప్ ను తీసుకున్నారు. ఇక సంగీత దర్శకుడిగా బాలయ్య ఆస్థాన వాయిద్యుడు తమన్ వర్క్ చేయబోతున్నారు. బాలయ్య కెరీర్ లో ఈ సినిమా బెస్ట్ వర్క్ ఫిల్మ్ అవుతుందని ఈ చిత్ర కథ తెలిసిన కొందరు టాలీవుడ్ సిర్కిల్స్ లో చెప్పుకుంటున్నారు.



# నవంబర్5న రాజాసాహెబ్ ఫస్ట్ సింగిల్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన రాజాసాబ్ ఫస్ట్ గ్లిమ్స్, ట్రైలర్ కు భారీ స్పందన వచ్చింది. రెబల్ స్టార్ బర్త్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని సంగీత దర్శకుడు తమన్ ఆ మధ్య హింట్ ఇచ్చాడు కానీ ఎటువంటి అప్డేట్ ఇవ్వకుండా జస్ట్ పోస్టర్ తో సరిపెట్టారు మేకర్స్. దాంతో ఫ్యాన్స్ కాస్త డిజప్పాయింట్ అయ్యారు. కనీసం ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఎప్పుడు ఉంటుందని డేట్ కూడా చెప్పలేదని సోషల్ మీడియాలో కామెంట్స్ చేసారు. తాజాగా పీపుల్స్ మీడియా నిర్మించిన మరో సినిమా మోగ్లీ ఫస్ట్ సింగిల్ లాంచ్ లో నిర్మాత విశ్వప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడూతూ' రాజసాబ్ ఫస్ట్ సింగిల్ ను నవంబరు 5న రిలీజ్ చేస్తాము. అలాగే జనవరి 9న వరల్డ్ వైడ్ గా సినిమా రిలీజ్ అవుతుంది. రిలీజ్ కు ముందు రాజాసాబ్ సెకండ్ ట్రైలర్ ను రిలీజ్ చేస్తాం' అని అన్నారు. రెబెల్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఫస్ట్ సింగిల్ అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.

# ఓటిటిలోకి 31న వస్తోన్న కొత్తలోక



చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాసింది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిందీ సినిమా. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని అభిమానులు ఎదురుచూశారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ జియో హాట్‌స్టార్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 31 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. తెలుగు, మలయాళం, తమిళ, హిందీతో పాటు బెంగాలీ, మరాఠీలలోనూ ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. చంద్ర అలియాస్ నీలి (కల్యాణి ప్రియదర్శన్) అతీంద్రియ శక్తులు కలిగి ఉంటుంది. ఒక మిషన్‌లో ఆమె త్రుటిలో శత్రువుల నుంచి తప్పించుకుంటుంది. దీంతో చంద్ర స్వీడన్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి తన గురించి ఎవరికీ తెలియకుండా ఒక కేఫ్‌లో పనిచేస్తూ ఉంటుంది. ఆమె పక్కింట్లో ఉండే సన్నీ (నస్లేన్) ఆమెతో స్నేహం పెంచుకుంటాడు. మరోవైపు ఇన్‌స్పెక్టర్ నాచియప్ప గౌడ (శాండి మాస్టర్), అతడి బాస్ మానవ అవయవాల అక్రమ రవాణా చేస్తుంటారు. అనుకోకుండా తారసపడిన చంద్రపై నాచియప్పకు అనుమానం కలుగుతుంది. మరి ఆ తర్వాత అతడు ఏం చేశాడు? అసలు చంద్ర ఎవరు..? ఆమెను చూసి సన్నీ ఎందుకు అంతగా భయపడ్డాడు? అనేది చిత్ర కథ. ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్లకు పైగా వసూలు చేసింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి

- మల్లాపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన: మంత్రి అడ్లూరి



**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 24) :** వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రైతులు కష్టపడి పండించిన వడ్లను ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్, సివిల్ సప్లయ్ అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అలాగే సన్న వడ్ల కొనుగోలు కూడా జరుగుతుందని, రైతులకు ప్రభుత్వం బోనస్ అందజేస్తుందని పేర్కొన్నారు. రైతులు మిల్లర్లతో మాట్లాడుకోవాలని ఎవరు చెప్పినా అది తగదు. మిల్లర్లతో మాట్లాడే బాధ్యత అధికారులదే రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అండగా ఉంటుంది అని మంత్రి స్పష్టం చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మీ అన్నగా నాదే బాధ్యత అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రూప్ల నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగి రెడ్డి తిరుపతిరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# 40 లక్షల తో సెంట్రల్ లైటింగ్ మారమ్మతులు





- చింతకుంట మినీ ట్యాంక్ బండ్ వద్ద 40 లక్షల తో సెంట్రల్ లైటింగ్ మారమ్మతులు - ఎం ఎల్ ఏ డాక్టర్ సంజయ్ కుమార్

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల పట్టణ చింతకుంట మినీ ట్యాంక్ బండ్ వద్ద 15th ఫైనాన్స్ నిధులు 40 లక్షలతో సెంట్రల్ లైటింగ్ మరమ్మత్తులు, వెహికల్ మౌంటెడ్ స్కై లిఫ్ట్ లాడార్ ను ప్రారంభించి, అనంతరం చింతకుంట స్మశాన వాటికలో 10 లక్షల సాధారణ నిధులతో రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ చింతకుంట స్మశాన వాటిక పరిశుభ్రత పాటిస్తు ఉత్తమ విధులు నిర్వహిస్తున్న సపాయి కార్మికుడు రాములు ను శాలువాతో సత్కరించి అభినందించారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, DE ఆనంద్, AE శరన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు బాలే శంకర్ ,సమీండ్ల శ్రీనివాస్, కప్పల శ్రీకాంత్, పంబల రాము,ఆరుముల్ల పవన్,పద్మావతి పవన్, గుర్రం రాము ,రజియుద్దీన్, దుమాల రాజ్ కుమార్, రాజు, జిలానీ, గౌస్, రమేష్, శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసంలో అమ్మవారి దర్శనం ఎంతో ప్రాశస్థ్యం

- లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ :** కార్తీకమాసం చాలా విశిష్టమైనదని , ఈ మాసంలో అమ్మవారు, శివుడిని దర్శనం చేసుకుంటే మంచి జరుగుతుందని 108 శ్రీచక్ర సహిత శ్రీ లలితమాత ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప అన్నారు. లలితామాత ఆలయం, శ్రీ సూర్య ధన్వంతరి ఆలయాల్లో శుక్రవారం సుహాసినీలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని, మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం గావించారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేసి, శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేయగా చెల్లం స్వరూప మరకత శ్రీ చక్రానికి భక్తి శ్రద్ధాలతో కుంకుమ పూజ చేశారు. అనంతరం స్వరూప మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు. అందుకే భక్తులు ఆలయాలు సందర్శించి భక్తి భావం పెంపోందించుకోవాలని స్వరూప సూచించారు. ఈ కార్యక్రమమంలో పొలాస ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, మహేందర్, సత్తయ్య, డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, గంగాధర్,ఉటూరి కళ్యాణి, హరిత, ఉటూరి అర్చన,వోడ్నాల లత, శ్వేత, భీమేశ్వరి, యశోద, గంగమ్మ, గంగమ్మ, అర్చకులు శ్రీహరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపంటలో పురుగు నివారణకు రైతులకు అవగాహన

- మండల వ్యవసాయ శాఖ అధికారి యం.రూషేంద్ర మణి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పత్తి పంటలో పచ్చ దోమ, తెల్ల దోమ మరియు ఆకుమచ్చ తెగులు, కాయ తొలుచు పురుగు పై రైతులకు దామరచర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి యం.రూషేంద్ర మణి నివారణ పై రైతులకు అవగాహన కల్పించారు. నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారి యం.రూషేంద్ర మణి, పత్తి పొలాల ను సందర్శించారు. ఈ సందర్భంగా పత్తి పంటలో పచ్చ దోమ, తెల్ల దోమ, మరియు ఆకు మచ్చ తెగులు, కాయ తొలుచు పురుగును గమనించారు. నివారణ చర్యలకు గాను రసం పీల్చే పురుగులకు ఎసేటమీప్రైడ్ 2గ్రామ్/లి, ఆకు మచ్చ తెగులు కి కార్బన్డిజంంమ్యాన్కోజబ్, లద్దపురుగులకు ఇమామెట్టిన్ బెంజోయేట్ మరియు వేప నూనె పిచికారి చేసుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు లావుడియా ఎర్రనాయక్, ధీరావత్ నిమ్మ, బాబు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్. పార్వతి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతున్న రోగులు




బెజ్జంకి పీహెచ్లో సిబ్బంది లేక సేవలు స్తంభన

**నేటి సాక్షి, బెజ్జంకి :** బెజ్జంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ అన్నారు. శుక్రవారం పీహెచ్సీ నీ సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, “24 గంటల వైద్య సేవలు అందించాల్సిన కేంద్రంలో ఒకే కాంట్రాక్ట్ నర్సు విధులు నిర్వర్తిస్తోంది. ఏఎన్ఎం, సిహెచ్ఓ, ఫార్మసిస్ట్, మేల్ సూపర్వైజర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. జిల్లా అధికారులు ఇప్పటికే రెండు సార్లు సందర్శించినప్పటికీ సిబ్బంది నియామకాలు జరగలేదని విమర్శించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే సిబ్బంది నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు బోనగిరి శ్రావణ్, రొడ్డ చరణ్, అంతటి రాకేష్, ప్రకాష్, హరి తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలి

చిలుకూరు మండల నిరుద్యోగ. యువతకు శుభవార్త.



**నేటి సాక్షి చిలుకూరు మండలం :** రేపు అక్టోబర్ బి25 శనివారం రోజున హుజూర్ నగర్ లో మన భారీనీటి పారుదల శాఖ మాత్యులు నలమాద.ఉత్తమ్ కుమార్ రెడ్డి. చేపట్టిన మెగా జాం మేళ ను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు . ఈ జాబ్ మేళాకు 150 కంపెనీలు. హాజరవుతున్న సందర్భంలో. అర్హత కలిగిన. నిరుద్యోగ యువత. పదో తరగతి.. నుండి పీజీ .వరకు. చదువుకున్న విద్యార్థులు అందరూ హాజరై ఈ యొక్క అవకాశాన్ని మన కోదాడ నియోజకవర్గ.. నిరుద్యోగ యువతి యువకులు పాల్గొని మీ అర్హతకు తగ్గ ఉద్యోగం పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులందరికీ .ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించడం జరిగింది. అని తెలియ జేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు వెంకటేశ్వర్లు చిలుకూరు

# ఆర్ టీ సి బస్ కు తప్పిన భారీ ప్రమాదం



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు)జగిత్యాల :** జగిత్యాల ధర్మపురి ప్రధాన రహదారి పై నేరెళ్ల వద్ద ఆర్టీసీ పల్లె వెలుగు బస్సుకు తప్పిన భారీ ప్రమాదం..పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కడంతో ఊడిపోయిన బస్సు టైరు... డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ప్రమాదంధర్మపురి నుంచి జగిత్యాల కు బయలుదేరిన బస్సులో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కడంతో ఓవర్ లోడ్ తో బస్సు వెనక టైరు ఊడిపోయింది. డ్రైవర్ అప్రమత్తతో ప్రమాదం తప్పింది. బస్సులో 100 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. బస్సు వేగంగా ఉన్నా ఎదురుగా వేరే వెహికల్స్ వచ్చిన ప్రమాదం జరిగేది. 60 నుంచి 70 మంది ప్రయాణించాల్సిన బస్సులో అడుగు తీసి అడుగు వేయకుండా వందమందికి పైగా ప్రయాణికులు ప్రయాణిస్తుండడంతో ఓవర్ లోడ్ వల్ల టైర్ ఓడిపోయిందని డ్రైవర్ తెలిపారు.ం

# మరికల్ లో ఇందిరమ్మకు భూమి పూజ

పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి.



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 24 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో పేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. నారాయణపేట రోడ్డు షాప్ ఓపెనింగ్ కార్యక్రమంలో మరికల్ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పాకాలను పరామర్శించిన రెడ్డి జేఏసీ



**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి & పాకాల శ్రీనివాస్ రెడ్డి గార్ల తండ్రి పాకాల చల్మారెడ్డి (రిటైర్డ్ టీచర్ )గత ఐదు రోజుల క్రితం మరణించగా శుక్రవారం సిద్దిపేట జిల్లా రెడ్డి జేఏసీ నాయకులు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి, మరియు జిల్లా రెడ్డి జేఏసీ నాయకులు రామచంద్రారెడ్డి, గాల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, శైలజ రెడ్డి మరియు లక్ష్మీపూర్ గ్రామ రెడ్డి జేఏసీ నాయకులు పల్లె రాజిరెడ్డి, పాకాల కృష్ణాకర్, అనుమాస శ్రీనివాస్ రెడ్డి,తాడూరి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
10
శనివారం
25 అక్టోబర్ 2025

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన..

**జగిత్యాల ఎస్ఎం అకాడమీ విద్యార్థులు**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ SGF వారి ఆధ్వర్యంలో కరీంనగర్లో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీలలో జగిత్యాలకు చెందిన గోపు మణిదీప్ రెడ్డి, బిడిగే అభిరామ్ మరియు మోక్షప్రద అండర్ 17 విభాగంలో అత్యంత ప్రతిభ కనబరచి నవంబర్ నెలలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు అంతేకాకుండా జోనల్ స్థాయిలోనే జగిత్యాల జిల్లా ఓవరాల్ సెకండ్ ఛాంపియన్గా నిలిచి జగిత్యాల జిల్లా ప్రజలు గర్వపడే విధంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎస్ఎం అకాడమీ జనరల్ సెక్రటరీ మరియు కోచ్ పోడేటి శ్రీకాంత్ గారితో పాటు జగిత్యాల జిల్లా ఎస్ఎం టేబుల్ టెన్నిస్ అకాడమీ సభ్యులు ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర సరిహద్దులో హై అలర్ట్



**నేటి సాక్షి, కోటపల్లి :** మావోయిస్టు అక్రమ కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా మావోయిస్టు పార్టీ భారత్ బంద్ కు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో రామగుండం కమీషనరేట్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో చెన్నూర్ రూరల్ పోలీస్ లు విస్తృత తనిఖీలు చేపట్టారు. సరిహద్దు వెంబడి ప్రాణహిత నది ఫెర్రీ పాయింట్స్ ను రహదారుల వెంబడి కల్వర్ట్స్ అదేవిధంగా వాహనాల తనిఖీ ముమ్మరంగా చేపట్టారు. ఈ తనిఖీలలో చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్ ఐ రాజేందేర్, కోటపల్లి, నీల్వాయి పోలీస్ లు మరియు స్పెషల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవుల సదర్ మన రాష్ట్రానికే ఖదర్ - కూన శ్రీశైలం గౌడ్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 127 రంగారెడ్డి నగర్ డివిజన్ కురుమ యాదవ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సదర్ సమ్మేళనంలో పాల్గొని దున్నరాజుల ప్రదర్శనను వీక్షించారు..అనంతరం సదర్ సమ్మేళన ఉత్సవ కమిటీ సభ్యులు వారి ఆచార సంప్రదాయాలతో మాజీ ఎమ్మెల్యే సన్మానించడం జరిగింది..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కులవృత్తులా కూటిరా పరిశ్రమా అని కొనియాడారు..యాదవ సోదరులు దున్నరాజులను పూజించి పాడి పశు సంపదను సంరక్షించుకొని ప్రతి సంవత్సరం సదర్ సమ్మేళనం జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు..నా బాల్యం, నా జీవన విధంగా అన్ని కులాలతో ముడిపడిఉందని సదర్ సమ్మేళనంలో గుర్తుచేసారు ఈ కార్యక్రమంలో లింగం యాదవ్, బాలరాజ్, మోటే శ్రీనివాస్ యాదవ్, నవీన్ కురుమ, శ్రీకాంత్ యాదవ్, సాయి, అశోక్, కిరణ్ యాదవ్, అంజప్ప, రవి, తిరుమలయ్య మరియు కాలనీవాసులు యాదవ్ సంఘ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ధన్వాడ పెద్ద చెరువులో చేప పిల్లల విడుదల





**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 24 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని పెద్ద చెరువులో నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గారి ఆధ్వర్యంలో రెండు లక్షల 18 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగింది. చిట్టెం మాధవరెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి గారి వ్యక్తిగత సహాయకులు, సదాశివరెడ్డి నారాయణపేట మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఆళ్లగడ్డ కాంత్ కుమార్ జిల్లా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మరియు బ్రహ్మానందం ధన్వాడ మండల ప్రత్యేక అధికారి గార్ల చేతులమీదుగా చేప పిల్లలను చెరువులో వదలడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ సింధుజ తాసిల్దార్ ధన్వాడ గారు, వెంకటేశ్వర్ రెడ్డి ఎంపీడీవో ధన్వాడ గారు జట్రం లక్ష్మయ్య గౌడ్ నారాయణపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్, వర్ధన్ ఫీల్డ్ ఆఫీసర్, అనిల్ కుమార్ ఫీల్డ్ ఆఫీసర్, గుండ్లకుంట నర్సింలు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యదర్శి ధన్వాడ, శ్రీనివాసరావు సెక్రటరీ ధన్వాడ, సంద లక్ష్మయ్య, సంద బాల్ రాజు, గువ్వలపల్లి వెంకట రాములు, టప్ప భాస్కర్, నీరటి అశోక్ కుమార్ నీరటి బాబా , ఎద్దుల రాఘవేందర్ పటేల్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్‌పై దాడి ఘటనపై తిరుపతి ఎంపీ తీవ్ర ఆగ్రహం

- కౌన్సిల్ సమావేశాన్ని రౌడీయిజానికి వేదికగా మార్చిన కూటమి ప్రభుత్వం - ఎంపీ గురుమూర్తి ఆగ్రహం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా అధికార కూటమి పార్టీ వ్యక్తులు సెనెట్ హాల్‌లోకి ప్రవేశించి కార్పొరేటర్‌పై దాడి చేసిన ఘటనపై తిరుపతి ఎంపీ గురుమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ తిరుపతిని గ్రేటర్ తిరుపతిగా విస్తరించే అంశాన్ని ప్రధాన అజెండాగా పెట్టాలని కోరారు. ప్రజల సమస్యలపై చర్చించాల్సిన పవిత్ర వేదిక అయిన కౌన్సిల్ హాల్‌లో పట్టపగలు గుండాయిజాన్ని ప్రోత్సాహించడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఎంపీ మండిపడ్డారు. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో భద్రత ఉండాల్సిన సమావేశ మందిరంలోనూ దాడులు జరగడం ప్రభుత్వం వైఫల్యమని స్పష్టం చేశారు. గతంలో డిప్యూటీ మేయర్ ఎన్నికల సమయంలో తమ కార్పొరేటర్లను అపహరించడానికి బయట దాడులకు పాల్పడితే, ఇప్పుడు ఏకంగా సెనెట్ హాలు లోపలే దాడి జరగడం కూటమి ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు ప్రస్తుతం తిరుపతిలో మద్యం ఏరులై పారుతున్న పరిస్థితుల్లో మత్తులో వ్యక్తులు సామాన్య ప్రజలపై దాడులు చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో తిరుగుతున్నాయని ఎంపీ గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. మంచి అజెండాపై చర్చ జరుగుతున్న సమయంలో దానిని అడ్డుకునేందుకే కుట్రపూరితంగా ఈ దాడి జరిపించిందని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రౌడీయిజాన్ని ప్రోత్సాహస్తుందా అని ప్రశ్నించిన ఎంపీ, దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి అరాచక ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

# పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటాం-కేఎల్ఆర్

- మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు.. సమత ప్రకాష్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 24:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పహాడీ షరీఫ్ లో.. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే, కేఎల్ఆర్ ఆదేశాల మేరకు.. నియోజకవర్గము మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్.. పహాడి షరీఫ్ కి చేరుకొని.. భర్తను కోల్పోయిన నియోజకవర్గం మహిళా జనరల్ సెక్రెటరీ సయ్యద్ తపస్సు నీ పరామర్శించడం జరిగింది. పార్టీని నమ్ముకుని సేవలందించే ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే.. ప్రజల పార్టీ.. ప్రజా ప్రభుత్వం. నియోజకవర్గంలో ఎన్నో సేవలు అందించినటువంటి మహిళ జనరల్ సెక్రటరీ సయ్యద్ తపస్సు కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేస్తూ.. కేఎల్ఆర్ ఆదేశాల మేరకు సయ్యద్ తపస్ ని పరామర్శించడం జరిగిందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో..బడంపేట మున్సిపల్ అధ్యక్షురాలు అమృత నాయుడు మీర్పేట్ అధ్యక్షురాలు పద్మశ్రీ జలపల్లి అధ్యక్షురాలు నజీం సుల్తానా మహిళా నాయకురాలు పాల్గొనడం జరిగింది

# పేదవాడికి కడుపు నింపేది..ఈ కూటమి ప్రభుత్వం

- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.
- 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం.
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నేటి సాక్షి:పాములపాడు 24 అక్టోబర్ :** శుద్ధ జలాన్ని బిందెలకు పట్టి మహిళలకు అందిస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి ప్రజాశక్తి పాములపాడు మండల కేంద్రమైన పాములపాడు లోని ఎస్సీ కాలనీలోని మినరల్ వాటర్ ప్లాంట్ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. తెలుగుదేశం యువ నాయకుడు కురువ రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముందుగా శబరి వాటర్ ప్లాంట్ కు పూజలు చేసి ప్రారంభించారు వాటర్ ప్లాంట్ దగ్గర ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆమె ఆవిష్కరించారు అనంతరం శుద్ధ జలాన్ని బిందెలతో నింపి మహిళలకు అందించారు ఈ సందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో ముందుకెలుతుందని, నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నామని ఆమె అన్నారు. పాములపాడు లోని ఎస్. సి కాలనీలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సూపర్ సిక్స్ లో ఇచ్చినటువంటి హామీలను ప్రభుత్వం ప్రజలకు నెరవేరుస్తుందన్నారు అలాగే రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా సీఎం చంద్రబాబు పరిశ్రమల పై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారనీ, ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలతో భేటీ అయ్యి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు సృష్టించి, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితాలను ఇస్తున్నాయని ఆమె వివరించారు. విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేలా ఉందనీ, దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థల నిర్మాణానికి వేగంగా అనుమతులు, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ ఉమ్మడి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, సమర్థవంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిని 16 నెలలోనే వచ్చిన పెట్టుబడులు అధికంగా రావడం జరింగిందిని, ఈ 16 నెలల్లో రాష్ట్రానికి . 11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని, గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు యువతలో అందనున్నాయని, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా, వారి అభివృద్ధికి బాటలు వేసేలా, యువతను ఒక బలమైన శక్తిగా మార్చేందుకు ఇటువంటి సంస్థలను రాష్ట్రానికి లోకేష్ సీఎం చంద్రబాబు, మంత్రి తీసుకువస్తున్నారని, అధునాతన టెక్నాలజీని విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు అందించాలని నైపుణ్య శిక్షణ కేంద్రాలతో పాటు వచ్చే విద్య సంవత్సరం నుండి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠ్యాన్ని చేర్చనున్నారని, ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకువచ్చి, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకురావడం జరిగిందని, ఇవి రాష్ట్రాభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడతాయని, హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖపట్నం కు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ మారనుందని, రూ.55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఆశియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ను నిర్మించబోతోందనీ, రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్రమ్మ ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ ఎస్సై కే సురేష్ బాబు సిఐ సురేష్ కుమార్ రెడ్డి , సర్పంచ్ మేకల భాగ్యమ్మ టైలర్ వెంకటస్వామి, కలబండి బాలస్వామి వాడలత్యాగరాజు చెరుకు అశోక్ రత్నం బరిగెల తిమ్మయ్య టీడీపీ నాయకులు గాండ్ల రవి, గాండ్ల సురేష్ , కె.వెంకటేశ్వర్లు, టేకూరి సాయి, అన్వర్ భాష, ఎం,రాజశేఖర్, కురువ ఎల్లయ్య, సీనియర్ టీడీపీ నాయకుడు,సాయికుమార్, మిట్టకందాల చింతల కుమార్ మురళీమోహన్, జనసేన రాము, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించం

- జస్టిస్ బీ.ఆర్. గవాయిపై జరిగిన దాడికి నిరనసగా హైదరాబాదులో నిర్వహించే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి.



**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు) :** ఆత్మగౌరవం కంటే తమకు ఏది ముఖ్యం కాదని, దళిత జాతి ఆత్మ గౌరవానికి ఆటంకం కలిగితే ఎంతటి పోరాటానికైనా సిద్ధ మని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నాయకులు స్పష్టం చేశారు. ఆత్మగౌరవ విషయంలో రాజీపడటమంటే ప్రాణం లేని నిర్జీవంతో సమానమని అభిప్రాయపడ్డారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షులు దుమల గంగారం మాదిగ ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై జరిగిన దాడి దేశంలోని దళిత ప్రజలందరిపై జరిగిన దాడిగా చూస్తున్నామని, ఇది దేశ ప్రజాస్వామిక విలువలపై, రాజ్యాంగ స్ఫూర్తిపై దాడి జరిగినట్లేనని వీరు అన్నారు. జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ నవంబర్, 01,న హైదరాబాద్ లో దళితుల ఆత్మగౌరవ మహా నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. కోర్టులో విచారణ జరుగుతున్నప్పుడు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై రాకేష్ కిషోర్ అనే అతను ఒక అడ్వకేట్ అయి ఉండి బూటును విసిరేశాడు. రాకేష్ కిషోర్ అడ్వకేట్ వృత్తిని రద్దు చేయాలని, కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్ మాదిగ, జిల్లా కార్యదర్శి సాంగేపు ముత్తు, ఉమెన్ రైట్స్ రాష్ట్ర నాయకులు నక్క గంగారం, జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారపూ దివాకర్, మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల సేవలు మరువలేనివి మెట్ పల్లి డీఎస్పీ రాములు

- పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రికార్డు స్థాయిలో 'మెగా రక్తదాన శిబిరం'
- శిబిరాన్ని ప్రారంభించిన మెట్ పల్లి డీఎస్పీ రాములు
- కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో యువతచే ఉత్సాహభరిత కార్యక్రమం






**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'మెగా రక్తదాన శిబిరం' రికార్డు స్థాయిలో ఘనంగా జరిగింది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో కోరుట్ల పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు.మెట్ పల్లి డీఎస్పీ రాములు ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, మొదటి రక్తదాతకు పండ్లు అందజేశారు. పోలీసులు, స్థానిక యువత, వ్యాపారస్తులు, రెడ్ క్రాస్ సభ్యులు కలిసి సుమారు 100 యూనిట్ల రక్తం దానం చేశారు.

**అమరవీరుల త్యాగాలు మరువలేనివి**

ఈ సందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ "దేశ శాంతి భద్రతల కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత. వారి త్యాగాలకు నిజమైన నివాళి రక్తదానం వంటి సేవా కార్యక్రమాల ద్వారానే ఉంటుంద'ని పేర్కొన్నారు.అలాగే, "ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండడమే కాక, ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలమవుతామ'ని తెలిపారు. ఈకార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఎస్ఐలు చిరంజీవి, శ్రీధర్ రెడ్డి, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# పాలేరు సంతలో మౌలిక వసతులు ఎక్కడ..?

- దెబ్బతింటున్న వీధి వ్యాపారులు..
- వసూళ్లు వరకే.. అవస్థాపన సౌకర్యాలు కరువాయే..
- తమ గోడును వెళ్ళబుచుతున్న కూరగాయల వ్యాపారులు..



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 24 :** "అంగట్లో అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్టు" ఈ సామెత పాలేరు సంతకు చక్కగా సరిపోతుంది.. కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ప్రతి శుక్రవారం వారపు సంత జరుగుతుంది.. ఈ వారపు సంత ద్వారా గ్రామ పంచాయతీకి లక్షల రూపాయల ఆదాయం సమకూరుతుంది. ప్రతి ఏటా జరిగే వారపు సంత వేలం పాటలో సంతకు లక్షల రూపాయల ఆదాయం వస్తుందనీ మీకు తెలుసా..? ఈ వేలం పాట ద్వారా లక్షల రూపాయలు గ్రామ పంచాయతీకి ఆదాయంగా మారుతుంది.. ఇంతవరకు బాగానే ఉన్నా , సంత ఆదాయానికి , అభివృద్ధికి కీలక పాత్ర వీధి వ్యాపారులదే వారికి కనీస సౌకర్యాలు లేకపోవడం కోస మెరుపు (కూరగాయలు అమ్ముకోవడానికి వచ్చే వారి వలనే ఆదాయం) .. ప్రతి వారం వారపు సంత రోజున దాదాపు 300 కూరగాయల దుకాణాలు వెలుస్తాయి .. ఆ రోజు వారపు సంత నుండి సంత నిర్వాహకులు వేల రూపాయలు వసూళ్లు చేస్తారు (ఒక్కో దుకాణం నుండి 50 రూపాయలు) అంటే అతిశయోక్తి కాదు.. ఇంత ఆదాయం వస్తున్న సంతలో కూరగాయలు అమ్ముకోవడానికి వస్తున్న వీధి వ్యాపారులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలం అవుతున్నారు.. కాదు అధికారుల నిర్లక్ష్యం కారణంగా వీధి వ్యాపారులు నష్టపోతున్నారు..

**వీధి వ్యాపారుల కష్టాలు పట్టించుకునే వారు లేరా..?**

వీధి వ్యాపారుల కష్టాలు పట్టించుకునే నాథుడే కరువయ్యారు.. దీంతో వీధి వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు.. ప్రతి రోజులాగే ఈ శుక్రవారం జరిగిన వారపు సంత రోజు ఎడతెరపని వర్షంతో వ్యాపారం లేక పాలేరు సంత వేలవేల పోయింది. వేల రూపాయల విలువైన కూరగాయలు అమ్ముకోవడానికి సరైన అవస్థాపన సౌకర్యాలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు.. సంతలో కనీస అవస్థాపన సౌకర్యాలు కల్పించడం ద్వారా (కూరగాయలను నిల్వచేయడానికి) వీధి వ్యాపారుల వ్యాపారం సజావుగా సాగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.. ప్రతి శుక్రవారం జరిగే వారపు సంతలో ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. కూరగాయలు అమ్ముకుంటున్నాం , వ్యాపారం చేసుకోవడానికి నిలువ నీడ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. తమ వల్లే ఇంత ఆదాయం వస్తున్నా.. తమకు మాత్రం చిన్న చిన్న సదుపాయాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.. వేలకు వేల రూపాయలు పెట్టుబడిగా పెట్టి కూరగాయలు పండిస్తున్నాం ( కొందరు మారు బేరం చేస్తున్నారు).. కానీ వర్షా కాలం , వాన కాలంలో కూరగాయలకు నీడ లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నాం.. తమ కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం సంత అభివృద్ధికి ఆలోచన చేయాలని కోరుతున్నారు..

**పశువుల సంతలో మరింత దోపిడీ..**

ఇక పాలేరు సంతలో పశువులు సంత గురించి ఎంత చెప్పుకున్న తక్కువే.. పశువులను కొనడానికి వచ్చిన , అమ్మడానికి వచ్చిన రహదారి ఖర్చుకు ఏం కొదవ ఉండదు. ఎంటర్ నుండి ఎగ్జిట్ వరకు పైసలతోనే పని.. ఒక రకంగా చెప్పాలంటే పాలేరు సంతకు ప్రధాన ఆదాయ వనరు పశువుల సంత.. ఇంత ఆదాయం వస్తున్న ఈ పశువుల సంతలో నిలబడడానికి నిలువ నీడ ఉండదు.. సంత రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఉండాల్సిందే.. వర్షా కాలంలో వర్షం వస్తే తడవాల్సిందే.. ఎండాకాలంలో అయితే ఇక అంతే సంగతి .. సంతకు వచ్చే వారి గొంతు తడుపుకోవటానికి కూడా మంచి నీటి చుక్క దొరకదు.. ఇక మూగ జీవాల పరిస్థితి చెప్పేది ఏమి లేదు.. దుమ్ము ధూళితో ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నో ఇబ్బందులు పడుతూనే ఉంటారు.. మరి ఇంత ఆదాయం వస్తున్న సంతలో అవస్థాపన సౌకర్యాలు లేకపోవడం గమనార్హం.. ఆదాయం కావాలి కాని అవస్థాపన సౌకర్యాలు మాకు పట్టదు అన్నట్టు వ్యవహరిస్తున్నారు అధికారులు.. ఇకనైన పాలేరు వారపు సంత అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..

# మంత్రి నాదెండ్లను కలిసిన పుంగనూరు జనసేన నాయకులు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 24 :** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను పుంగనూరు జనసేన పార్టీ నాయకులు కలిశారు మూడు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతికి వచ్చిన మంత్రి నాదెండ్ల మనోహర్ తిరుపతి పద్మావతి గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుంగనూరు నియోజకవర్గం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని అదేవిధంగా పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుంచి కృషి చేయాలని నాయకులను ఆదేశించినట్లు వారు వివరించారు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కోలా సోమశేఖర్, పుంగనూరు జనసేన పార్టీ ఇంచార్జ్ సిరువేలు చిన్న రాయల్, పిఎస్సి చైర్మన్ రమణ రాయల్, టౌన్ అధ్యక్షులు నరేష్ రాయల్ ఎన్ఆర్ఐ వింగ్ కుమార్ రాయల్ రూరల్ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం సోమల మండల అధ్యక్షులు భూషణ్ రాయల్ చౌడేపల్లి మండల నాయకులు గందోడి చరణ్ రాయల్ పులిచర్ల మండల దీప మోహన్ మునికృష్ణ, కదిరిప్ప, అంజి నవీన్ రాయల్ హేమంత్ రాయల్ ఏఎంసీ డైరెక్టర్లు మురళి, రెడ్డి శివ, కలిసి దుశ్శాలువతో సత్కరించారు

# గంగమ్మ ఆలయంలో రాహుకాల అభిషేకం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 24 :** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే ఆలయంలో అమ్మవారికి వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు అనంతరం భక్తుల సమక్షంలో రాహుకాల సమయం నందు అభిషేకం చేశారు ఈ అభిషేకంలో పాల్గొన్న వారికి సకల సుఖాలు శుభాలు జరుగుతాయని వేద పండితులు అంటున్నారు ఈ సందర్భంగా అభిషేకానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు అనంతరం పాత కళ్యాణ్ కట్ట వద్ద అన్నప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార ఆర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు

# పోలీస్ విధులకు ఆటంకం- మైనర్ రిమాండ్‌కు తరలింపు

**శబ్ద కాలుష్యంపై ప్రజల ఫిర్యాదు.. రంగంలోకి దిగిన పోలీసులు..**



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ విధులకు ఆటంకం కలిగించినందుకు గాను ఒక మైనర్ వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై బి. శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..తేదీ 21.10.2025 రోజున రాత్రి సమయంలో సర్పంచ్ తండా గ్రామంలో అధిక శబ్దాలతో డీజే పెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. శబ్ద కాలుష్యంపై ఆగ్రహించిన గ్రామస్తులు వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు రుద్రంగి పోలీసులు హుటాహుటిన సర్పంచ్ తండాకు చేరుకున్నారు. అధిక శబ్దాలు చేస్తున్న డీజేను ఆపమని అక్కడున్న వ్యక్తులకు సూచించారు. ఈ క్రమంలో, డీజే ఆపడానికి నిరాకరించిన వారిలో ఒక వ్యక్తి పోలీసుల విధులకు ఆటంకం కలిగించాడు. దీంతో, ఎస్సై బి. శ్రీనివాస్ ఆ మైనర్ వ్యక్తిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసిన అనంతరం, ఈ రోజు ఆ వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వెల్లడించారు. శబ్ద కాలుష్యంపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై బి. శ్రీనివాస్ హెచ్చరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
శనివారం
25 అక్టోబర్ 2025

# పశువుల దావకాన లేక రైతులు ఇబ్బంది

పెద్దపులి నాగారం రైతులు.



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 24:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామ రైతులు పశువుల దావకాన లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామ పరిసర ప్రాంతాల్లో పశువుల వైద్యశాల లేకపోవడంతో పశువులకు వ్యాధులు వచ్చినప్పుడు చికిత్స చేయించేందుకు దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యూచర్ సిటీ,శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి సమీపంలో ఉన్న పెద్దపులి నాగారం గ్రామ రైతులు అధికంగా పశువుల పెంపకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.పశువులకు వ్యాధులు వచ్చినప్పుడు సమీపంలోని చిన్న గోల్కొండ పశువైద్యశాలకు వెళ్ళినా మీ ఊరు మా పరిధిలోకి రాదు అంటూ అక్కడి అధికారులు తిరస్కరిస్తున్నారని రైతులు తెలిపారు.దీంతో దాదాపు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న దుబ్బచెర్ల పశువైద్యశాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాల్సి వస్తోందని,రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇది చాలా ఇబ్బందిగా మారిందని వారు పేర్కొన్నారు.మా ఊరికి పశువుల దావకాన ఏర్పాటు చేస్తే గ్రామ రైతులకు ఎంతో ఉపశమనం లభిస్తుంది.అలాగే మా చుట్టుపక్కల ఉన్న పడమటి తండా,నందుపల్లి,చిన్న తండాల రైతులకు కూడా మేలు జరుగుతుంది అని పెద్దపులి నాగారం రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మాకు న్యాయం చేయండి సార్


సరస్వతిగూడ భూ సమస్యలపై కేఎల్ఆర్ తో భేటీ



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 24:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని సరస్వతిగూడలో నెలకొన్న భూ సమస్యలు తీర్చాలని ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన్ను కలిసి భూములపై ఉన్న వివాదాలను వివరించారు.ఎలాంటి వివాదాలకు తావులేకుండా ప్రభుత్వ అధికారులతో రీ – సర్వే చేయించి ఇరువర్గాలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు కేఎల్ఆర్.

# మోడల్ సోలార్ విలేజ్ గా మరికల్

పేట జిల్లా కలెక్టర్....



**నేటి సాక్షి ప్రతినిధి :** సూర్య ఘర్ బిజిలీ యువజన పతకం కింద నారాయణపేట ల్లాలోని మరికల్ మండల కేంద్రంను మోడల్ సోలార్ విలేజ్ గా ఎంపికైందని సిక్త పట్నాయక్ తెలిపారు. శుక్రవారం నాడు నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మరికల్ మండల కేంద్రంలో సోలార్ విలేజ్ గా మార్చేందుకు క్షేత్రస్థాయితో పర్యటించి డీ పి ఆర్ సిద్ధం చేయాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారులను కోరారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనము ఏర్పాటు చేయాలి

ఏబీవీపీ మరికల్...



**నేటి సాక్షి,నారాయణపేట అక్టోబర్ 24 :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మరికల్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెనూ ప్రకారమే మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలి, పై అధికారులు ఎప్పటికప్పుడు విద్యార్థుల భోజనం పట్ల దృష్టి సాధించి విద్యార్థులకు ఎటువంటి హామీ జరగకుండా చూడాలని మరికల్ విద్యాధికారి అయినటువంటి ఎంఈఓ సార్ గారిని కలవడం జరిగింది,ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కన్వీనర్ నరేష్,ఏబీవీపీ నాయకులు సూరీటీ.బన్నీ,యజ్ఞ భారత్,రాకేష్, చిన్నరాయుడు, ప్రశాంత్,వసంత్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి ఆదర్శంగా నిలవాలి

- ప్రతి విద్యార్థిని తమ ప్రాంత పిల్లలకు స్ఫూర్తిగా ఉండాలి..
- మెనూ ప్రకారం భోజనం పెట్టాలి..
- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్
- నేరెళ్ల లోని బాలికల గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీ

**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల: ( కోక్కుల వంశీ ):** విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి, వివిధ ఉద్యోగాల్లో, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ పిలుపునిచ్చారు. నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయంలోని ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఎవరైనా సెలవులో ఉన్నారా అని ఆరా తీశారు. సెలవుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. కిచెన్ లో మెనూ చార్ట్ ను



పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే వివరాలను సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లో ఉన్న కూరగాయలు, కోడిగుడ్లు పరిశీలించారు.

# పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి వినతి



మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో.....

**నేటి సాక్షి, నారాయణపేట అక్టోబర్ 24 :** మరికల్ మండలానికి మరియు గ్రామానికి ఒక మినీ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలన్న అభ్యర్థనతో మరికల్ యువక మండలి మరియు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మేడం గారు, నారాయణపేట శాసన సభ్యురాలు గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ పర్ణిక రెడ్డి మేడం గారు సానుకూలంగా స్పందిస్తూ మరికల్‌లో ఖచ్చితంగా ఒక ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసే దిశగా నేను ప్రయత్నం చేస్తున్నాను. అని హామీ ఇచ్చారు. అంతేకాకుండా భూమిగుర్తింపు కోసం ఎమ్మార్వో గారికి సర్వే చేయమని సూచించినట్లు కూడా తెలిపారు. అదేవిధంగా మరికల్ జూనియర్ కాలేజీ విషయమై కూడా కాలేజీ సాంక్షన్ కోసం ప్రపోజల్ సమర్పించాము.అని స్పష్టంగా తెలిపారు. ఎమ్మెల్యే మేడం గారి ఈ సానుకూల స్పందనకు మరికల్ యువక మండలి, అఖిలపక్ష నాయకులు, క్రీడాకారులు, యువత తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాము.

# ఘోర బస్సు ప్రమాదం- ఘటనా స్థలంలో ఎంపీ బైరెడ్డి శబరి

**నేటి సాక్షి, పాములపాడు అక్టోబర్ 24 కొత్త స్వరం :** కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకోవడం తెలిసిందే. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న వేమూరి కావేరి ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు అగ్నికి ఆహుతైంది. ఈ దుర్ఘటనలో 20 మందికి పైగా





ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. కర్నూలు సమీపంలోని చిన్నటేకూరు వద్ద ఎదురుగా వస్తున్న ఓ బైక్.. బస్సు ఫ్యూయల్ ట్యాంక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని ఎంపీ బైరెడ్డి శబరి తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఆమె ప్రమాద వివరాలను మీడియాకు వెల్లడించారు. ఇంధన ట్యాంక్‌ను బైక్ ఢీకొట్టడంతో క్షణాల్లో మంటలు వ్యాపించాయని, బస్సు 'బాంబులా పేలినట్లు' ఓ ప్రత్యక్ష సాక్షి చెప్పారని ఆమె వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు చాలా మంది ప్రయాణికులు గాఢ నిద్రలో ఉన్నారు. అప్రమత్తమైన కొందరు వెంటనే బస్సు కిటికీల అద్దాలు పగలగొట్టి బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. మొత్తం 19 మందిని సురక్షితంగా బయటకు తీసుకురాగలిగామని ఎంపీ శబరి చెప్పారు. వీరిలో కొందరికి స్వల్ప గాయాలు, మరికొందరికి ఫ్రాక్చర్లు అయ్యాయని, అయితే ఎవరి పరిస్థితీ విషమంగా లేదని ఆమె స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు, మిగిలిన వారి మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. గంట, గంటన్నర వ్యవధిలో విచారణ పూర్తి చేసి, మృతుల వివరాలను వెల్లడిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ గారు వెంటనే స్పందించి బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలని ఆదేశించారని బైరెడ్డి శబరి తెలిపారు.

# రాజన్న ఆలయం వద్ద పేదలకు అన్నదానం



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ :** మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1645 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు అన్నార్తులకు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు.శుక్రవారం అన్నదాతలుగా నరాల శ్రీ.సహర్ష్ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు,శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్కపూట పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్, నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, ప్రతాప నటరాజు, సగ్గు రాహుల్, గొట్టం శ్రీనివాస్, కోయినేని అంజయ్య కుటుంబ సభ్యులు, నరాల మహేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
25 అక్టోబర్ 2025


# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

- **మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు గారికి వినతి....**




**నేటి సాక్షి,నారాయణపేట అక్టోబర్ 24:**తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్య లు పరిష్కారించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందిలి టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ , తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కొలిమి రాములు సమస్యలను వివరిస్తూ రాష్ట్ర వ్యాపితంగా మున్సిపల్ రంగంలో సుమారు 65 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి మూడు కేటగిరిల వారీగా వేతనాలు చెల్లిస్తున్నారు. కేటగిరి-1 రూ. 15,600/-, కేటగిరి-%××% రూ. 19,500/-, కేటగిరి-%×××% రూ.22,750/- వేతనాలు ఇస్తున్నారు. నేటి నిత్యావసర సరుకుల ధరలు చూస్తే ప్రభుత్వం ఇచ్చే వేతనం సరిపోవడం లేదు. కుటుంబ భారాన్ని మోయడం కష్టతరం అవుతున్నది. అనారోగ్యాలు సంబవించినప్పుడు విద్యార్థులకు ఫీజులు చెల్లించే సమయంలో అప్పులు చేసుకొని ఫీజులు కట్టాల్సిన పరిస్థితి దాపురించింది. జీవితం అంతా అప్పుల భారంతో జీవిస్తున్నారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాల్సిన అవసరం వుంది. ఆంధ్ర రాష్ట్రంలో కేటగిరి-%×% రూ.18,500/- నుండి రూ.24,500/- లు వరకు చెల్లిస్తున్నారు. ఆ రకంగా తెలంగాణాలో కూడా వేతనాలు పెంచాల్సిన అవసరం వుంది.మున్సిపల్ పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ కార్డులు చాలా మున్సిపాలిటీలలో లేవు. అనారోగ్యాలు వచ్చినప్పుడు ప్రైవేటు హాస్పటల్స్లో డబ్బులు చెల్లించి వైద్యం చేసుకునే స్థితి వున్నది. వెంటనే ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలి. సం||రానికి వర్కర్ షేర్ రూ.1,500 కట్ చేసినా ప్రయోజనం లేకుండా వున్నది.2011 జనాభా పద్ధతి ప్రకారం 500 మంది జనాభాకు 1 వర్కర్ను నియమించుకున్నారు. 2025 సంవత్సరానికి జనాభా పెరిగింది. మున్సిపల్ కార్మికులపై పనిభారం విపరీతంగా పెరిగిపోయింది. 2025 జనాభా ప్రాతిపదికన సిబ్బందిని నియమించాలి. కార్మికుల పని భారం తగ్గించాలి. మేడే కానుక కొన్ని మున్సిపాలిటీలలో అమలు కావడం లేదు. అమలు చేయాలి. నూతనంగా అప్గ్రేడ్ అయిన మున్సిపాలిటీలలో 5 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. శానిటేషన్ వర్కర్స్ సబ్బులు, నూనెలు, గౌజులు, ఆఫ్రాన్స్, షూస్లు సంవత్సరాలు గడిచినా ఇవ్వడం లేదు. వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (రిజిస్ట్రేషన్ నెంబర్ 96 అనుబంధం) నాయకులు జి కృష్ణయ్య, బాలకృష్ణ, జే బాబు, రాయకోడ ఆంజనేయులు, రామలింగం, వెంకటేష్ , బేగరి నరసింహ, లింగన్న, కర్రెం నర్సప్ప, శివ, రాకేష్, ఎమ్మార్ అనిల్, బాలమ్మ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన సబ్ సెంటర్

**కొత్తగా కట్టించాలని కోరుతూ వినతి**





**నేటి సాక్షి :పాములపాడు అక్టోబర్ 24 :** పాములపాడు మండల కేంద్రం లోని ఆరోగ్య ఉప కేంద్ర అయినటువంటి హెల్త్ సబ్ సెంటర్ చాల రోజుల నుండి శిధిలావస్థ కు చేరింది.. అయితే పాములపాడు సెంటర్లో ఉన్నటువంటి సబ్ సెంటర్ ను గత ప్రభుత్వం వాళ్ళు అధికారులు మరియు ఉన్నతాధికారులు చూస్తూ చూడనట్లు వ్యవహరించారు.. చివరకు సబ్ సెంటర్ పడిపోవడానికి సిద్ధంగా ఉన్నది. ఇలా అయితే గ్రామ ప్రజలకు మరియు గర్భిణి స్త్రీలకు పేసెంట్ లకు, ఇతరత్రా రోగులకు చాల ఇబ్బంది కరంగా ఉన్నది. కాబట్టి ఈరోజు నంద్యాల ఎంపీ శబరి గారు పాములపాడు పర్యటనలో భాగంగా హెల్త్ సిబ్బంది వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పాములపాడు 1 గ్రామ ఆరోగ్య శిధిలావస్థ కు చేరిన సబ్ సెంటర్ కేంద్రము పునర్నిర్మాణము చేయుట ఆరోగ్య కర్త ఏఎన్ఎం ,మాధవి ఎంపీ బైరెడ్డి శబరి కి వినతి పత్రం సమర్పించారు. పాములపాడు విలేజ్ హెల్త్ సెంటర్ గత 3 సంవత్సరములుగా వుపయోగించుటకు వీలు కానీ పరిస్తులలో వుందిని ప్రజలకు అందించే సేవలకు తీవ్ర అంతరాయము ఏర్పడుతుందని గర్భవతులకు మరియు చిన్న పిల్లలకు ప్రభత్వము వారి ద్వారా ఇచ్చే సేవలు గర్భవతులను పరీక్ష చేయుటకు, పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకా ల వంటి కార్యక్రమమును నిర్వహించుటకు వీలు లేని పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రస్తుతము గ్రామ పెద్దలు ఇచ్చిన రూమ్ నందు కొన్ని రోజులు మా విధులు నిర్వహించాం, అయితే ఇప్పుడు ఇచ్చినటువంటి రూము ఖాళీ చేయాలని అన్నారు. వీటి ద్వారా నిర్వహణకు తీవ్ర అంతరాయము కలుగుతుంది, కాబట్టి దయచేసి ప్రభుత్వము వారి బిల్డింగ్ ను మరమ్మతులు చేయించి ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభంలోకి తీసుకురావాలని ఆరోగ్య సిబ్బంది వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమం హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున, సిహెచ్ఓ. హన్నమ్మ , మలేరియా యూనిట్ పుల్లయ్య, ఆశలు విజయ కుమారి, మొగిలేశ్వరి, వెంగమ్మ, దేవమని, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# బస్సు దహనం ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

- **కర్నూలు బస్సు దహనం ఘటనలో చనిపోయిన వారికి, క్షతగాత్రులకు, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు.**









**నేటి సాక్షి: పాములపాడు అక్టోబర్ 24 :** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఉలిందకొండ బస్సు దుర్ఘటనలో చనిపోయిన వారికి నివాళులు, క్షతగాత్రులకు(గాయపడిన వారికి), బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు %c% హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు సింగపూర్ నుండి మీడియాతో మాట్లాడుతూ బస్సు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడానికి మాటలు రావడం లేదని అన్నారు. కర్నూలు జిల్లాలో, ఘోర బస్సు అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వి.కావేరి ట్రావెల్స్ బస్సు కర్నూలు శివారు చిన్నటేకూరుకు దగ్గరలో ఉలిందకొండ దగ్గర జాతీయ రహదారి 44పై అగ్ని ప్రమాదానికి గురైంది. శుక్రవారం తెల్లవారుజామున ఈ దుర్ఘటన జరిగిందన్నారు. అగ్నిప్రమాదానికి బస్సులోనే పలువురు సజీవదహనం అయ్యారన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 39 మంది వరకు ఉన్నట్లు సమాచారం. 12 మంది వరకు స్వల్ప గాయాలతో బయటపడినట్లు, 24 మందికి పైగా దుర్మరణం చెందారన్నారు. హైదరాబాద్ నుంచి వెళ్తున్న ఈ బస్సు కర్నూలు నగర శివారులో ఉలిందకొండ సమీపంలోకి రాగానే వెనక నుంచి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టిందన్నారు. ఆ బైకు బస్సు కిందికి వెళ్లి ఇంధన ట్యాంకును ఢీకొట్టడంతో మంటలు చెలరేగి బస్సు అంతా మంటలు వ్యాప్తిచెందాయన్నారు. గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకొని, చనిపోవడం దుఃఖించవలసిన విషయం అన్నారు. పోలీసులకు సమాచారం రావడంతో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ఏ.సిరి, పోలీసులు హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారన్నారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారన్నారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయిందన్నారు. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చాలా బాధాకరం కర్నూలు బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోయారన్నారు. నెల్లూరు (జిల్లా), వింజమూరు మండలంలోని, గోళ్లవారిపల్లికి చెందిన గోళ్ల రమేశ్ (35), భార్య అనూష (32), కుమారుడు యశ్వంత్ (8), కూతురు మన్విత (6) మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. అటు బస్సు ఢీకొట్టడంతో పల్సర్ బైకుపై వెళ్తున్న వ్యక్తి కూడా చనిపోయాడన్నారు. అతడు కర్నూలు జిల్లా ప్రజానగర్ కు చెందిన శంకర్ గా గుర్తించారన్నారు. మె-ంతం ఈ ప్రమాదంలో 24 మంది చనిపోయినట్లు సమాచారం ఉందన్నారు.కర్నూలు బస్సు ప్రమాద ప్రయాణికుల పూర్తి జాబితా ఇదే అశ్విన్‌రెడ్డి (36), జి.ధాత్రి(27), కీర్తి(30), పంకజ్(28), యువన్ శంకర్‌రాజు (22), తరుణ్(27), ఆకాశ్(31), గిరిరావు (48), బన సాయి(33), గణేశ్(30), జయంత్ పుష్పాహ (27), పిల్వామిన్ బేబి (64), కిశోర్ కుమార్ (41) రమేష్(30) అతడి ముగ్గురు కుటుంబ సభ్యులు, అనూష(22), మహ్మద్ ఖైజర్ (51), దీపక్ కుమార్ (24), అన్డోజ్ నవీన్‌కుమార్ (26), ప్రశాంత్ (32), ఎం.సత్యనారాయణ(28), మేఘనాథ్ (25), వేణు గుండ (33), చరిత్ (21), చందన మంగ (23), సంధ్యారాణి మంగ (43), గ్లోరియా ఎల్లెస శ్యామ్ (28), జయ-సూర్య(24), హారిక (30), శ్రీహర్ష (24), శివ (24), శ్రీనివాస రెడ్డి (40), సుబ్రహ్మణ్యం (26), కె.అశోక్ (27), రామిరెడ్డి, ఎం.జి.రామారెడ్డి (50), ఉమాపతి (32), అమృత్ కుమార్ (18), వేణుగోపాల్‌రెడ్డి (24) ఉన్నారన్నారు. క్షౌగా, బస్సు ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్‌ను బ్రేక్ చేసి మృత్యుంజయులుగా బయటపడిన వారిలో జయసూర్య, రామిరెడ్డి, ఆకీరా, వేణుగోపాల్ రెడ్డి, హారిక, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్ కుమార్, అఖిల్, జస్మిత, రమేశ్, సుబ్రమణ్యం ఉన్నారన్నారు. అయితే, ఫోరెన్సిక్ నిపుణులు డెడ్‌బాడీల శాంపిల్స్ సేకరించి, డీఎన్ఏ టెస్టులు చేసిన తర్వాత, పూర్తి మృతుల వివరాలు బయటకు వస్తాయన్నారు. ఆ హృదయవిషాదకరమైన ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఫ్యామిలీ అందరికీ మనోధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని, అండగా ఉండాలని అంతర్జాతీయ సమాజ సేవకుడు %c% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు కోరారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**



**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి:** హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ య-ువకులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ శుక్రవారం విలేకరుల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... టెన్త్ నుండి ఎంబీఏ వరకు చదివి,18-40సం.రాల మధ్య వయస్సు కలిగిన ప్రతి నిరుద్యోగి క్యూఆర్ కోడ్ ద్వారా తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.అలాగే తమ వెంట ఐదు సెట్లు రెన్యూమ్ లు తీసుకెళ్లాలని సూచించారు.ఈ జాబ్ మేళాలో పాల్గొంటే నిరుద్యోగులు ఉద్యోగం పొందే అవకాశం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి లు ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక రంగాలలో జిల్లాను హుజూర్నగర్ కోదాడ ను అభివృద్ధి చేయడానికి మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు చైర్ పర్సన్ తిరుపతమ్మ తెలిపారు..

# యాస్వాడ లో శివాలయం భూమి పూజ



**నేటి సాక్షి గన్నేరువరం :** మండలంలోని యాస్వాడ గ్రామంలోని హనుమాన్ ఆలయం ఆవరణలో శివాలయం నిర్మాణం కొరకు శుక్రవారం రోజున భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అప్పిడి మధుసూదన్ రెడ్డి మరియు బొరెడ్డి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యాస్వాడ గ్రామ లోయర్ మానేరు డ్యామ్ నిర్మాణం లో భాగంగా ముంపుకు గురైన తరువాత గ్రామం లోని చాలా మంది ఉపాధి కొరకు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన పుట్టి పెరిగిన స్వంత ఊరి మీద వున్న మమకారంతో ప్రస్తుత మరియు పూర్వ గ్రామస్తులు అందరూ కలిసి స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకొని యసవాడ శివ పంచాయతన సహిత శ్రీ రామాలయం నిర్మాణం కొరకు పూనుకున్నారని ఇందులో భాగంగా ఈరోజు శివాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం గ్రామస్తులందరికి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగిందని అన్నారు. ఆలయం నిర్మాణం కోసం భూమిని విరాళంగా ఇచ్చిన డాక్టర్ శ్రీరామ్ రెడ్డి డాక్టర్ అరుణ గార్లను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో బొమ్మ ఈశ్వర్ గౌడ్ దానవేణి లక్ష్మీనర్సు ర్యాకం అంజయ్య పుల్లెల జగన్ మోహన్ కటకం సత్తయ్య చిగురు సంజీవ్ జక్కనపల్లి మధుకర్ కటకం శ్రీకాంత్ మామిడిపల్లి అంజయ్య బూర నవీన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**నేటి సాక్షి, నారాయణపేట అక్టోబర్ 24:** నారాయణపేట నియోజకవర్గం లోని మరికల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మరికల్ మండలంలో నూట ఆరు మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రామకోటి నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, ఆర్బి సుధాకర్ రెడ్డి, నాయకులు గొల్ల కృష్ణయ్య, రాఘవేంద్ర రామకృష్ణారెడ్డి, బైసన్ రాఘవేంద్ర, చిన్నయ్య, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14
శనివారం
25 అక్టోబర్ 2025

# శ్రీ వర్షిత ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే....

- మృతురాల కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి
- పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్ చేయాలి
- చాతగాని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి
- మృతురాలి కుటుంబానికి కౌశిక్ రెడ్డి 50వేల ఆర్థిక సాయం
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**నేటి సాక్షి హుజూరాబాద్ :** గురుకులం రెసిడెన్షియల్ పాఠశాల వంగరలో చదువుతున్న శ్రీ వర్షిత ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం హుజురాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఆత్మహత్యకు పాల్పడిన చిన్నారికి న్యాయం చేయాలంటూ వర్షిత మృతదేహంతో అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నాలో భాగంగా ఆయన మాట్లాడారు. హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన తిరుపతి కూతురు శ్రీ వర్షిత ప్రిన్సిపల్ వేధింపులు భరించలేక మరణించింది అని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ తన ఆధీనంలో పెట్టుకొని పేద విద్యార్థులకు న్యాయం చేయాల్సింది పోయి వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని ఆరోపించారు. కెసిఆర్ హయాంలో విద్యార్థులు అన్ని రకాల వసతులతో పాటు రక్షణతో కూడిన విద్యను అందించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలతో మొదలుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలలు,హవిద్యాసంస్థలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఎలుకలు, కుక్కలు కోతులు కరిచిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనతోనే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. శ్రీ వర్షిత ఆత్మహత్యకు కారణమైన ప్రిన్సిపాల్ ను విధుల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అసమర్థ పాలనకు విద్యార్థుల జీవితాలు బలవుతున్నాయని అన్నారు. అనంతరం మృతురాలు వర్షిత కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట మృతురాలి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్న.

# గంజాయి, మత్తుపదార్థాల కోసం పోలీసులు శోధన



**నేటి సాక్షి - మెట్ పల్లి ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం మెట్‌పల్లి పట్టణ బస్టాండ్ పరిసరాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. గంజాయి, నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన నార్కోటిక్స్ కుక్కల దళం (డాగ్ స్క్వాడ్) ను ఉపయోగించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి సీఐ అనిల్ ,ఎస్ఐ కిరణ్ మెట్‌పల్లి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. బస్టాండ్ ప్రాంగణంలో నిలిచిన ప్రయాణ బస్సులు, ప్రయాణీకుల లగేజీ, వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

**స్పెషల్ డ్రైవ్ లో కొనసాగుతాయి :** ఈ తనిఖీల సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..“జిల్లా పరిధిలో డ్రగ్ రాకపోకలను పూర్తిగా అణచివేసేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి పట్టణంలో ఈ తరహా ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయి. యు-వతను మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం” అని పేర్కొన్నారు. స్థానికులు పోలీసులు చేపట్టిన చర్యలను ప్రశంసించారు.

# ఇద్దరు గంజాయి విక్రేతలకు ఏడు సంవత్సరాల జైలు శిక్ష

**నేటి సాక్షి - ఇబ్రహీంపట్నం ( రాధారపు నర్సయ్య ) :** గంజాయి పెంచి, అమ్మకానికి పాల్పడిన ఇద్దరు యువకులకు జగిత్యాల జిల్లా మొదటి సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ ఏడు సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు చెరో ₹.20,000 జరిమానా విధించారు. ఈ కేసులో A-1 గిడ్డె వినోద్ (25) గోనెకపువాడ, ఇబ్రహింపట్నం మండలం వాసి కాగా,A-2 జాధవ్ రంజిత్ (25) నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం సిర్పెల్లి గ్రామానికి చెందినవాడు. వీరు గంజాయిని అక్రమంగా పెంచి, సరఫరా చేసి, లాభాలు ఆర్జించే ప్రయత్నం చేసినట్లు కోర్టు తేల్చింది.

**వర్షకొండలో దొరికిన గంజాయి ముఠా :**021 అక్టోబర్ 25న ఉదయం 8.15 గంటలకు వర్షకొండ గ్రామ శివారులోని సబ్‌స్టేషన్ వద్ద ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులు గంజాయి కలిగి ఉన్నారని అప్పటి ఎస్ఐ శ్రీమతి ఎం. రాజప్రమీలా గారికి సమాచారం అందింది. వెంటనే ఆమె తహసీల్దార్ గారితో పాటు సిబ్బందిని తీసుకుని అక్కడికి చేరి దాడి చేశారు.సంఘటన స్థలంలో ఉన్న ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి 2.2 కిలోల గంజాయి, TS06 EA 0977 నంబర్ స్విఫ్ట్ కారు, అలాగే ₹.5,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో వీరు గంజాయి వ్యాపారంలో నిమగ్నమై ఉన్నట్లు బయటపడింది.

**గంజాయితో డబ్బు సంపాదన యత్నం :** వినోద్ తరచుగా రంజిత్ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి, ఇబ్రహింపట్నం, మెట్పల్లి ప్రాంతాల్లో ఎక్కువ ధరకు అమ్మేవాడు. అతనిపై ఇప్పటికే మూడు గంజాయి కేసులు నమోదు అయ్యాయని పోలీసులు తెలిపారు.

ఇక రంజిత్ తన వ్యవసాయ భూముల్లోనే గంజాయి పండించి, స్థానికులకు అమ్ముతూ అక్రమంగా డబ్బులు సంపాదించేవాడు.

**పోలీసుల కృషి, ఎస్పీ అభినందనలు :** ఈ కేసు విచారణలో కీలక పాత్ర పోషించిన మెట్ పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. శ్రీను, ఎస్ఐ ఎం. రాజప్రమీలా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. మల్లికార్జున్, సీఎంఎస్ ఎస్సై శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ టి. రంజిత్, సీఎంఎస్ కానిస్టేబుల్ రాజు లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.గంజాయి పెంపకం, రవాణా, అమ్మకాలు చట్ట విరుద్ధం. ఈ తరహా అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తప్పవు. ముఖ్యంగా యువత ఇలాంటి దారుణమైన దారులు ఎంచుకోవద్దని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.

# సాతారాం గ్రామంలో దాతృత్వం చాటిన అడ్వకేట్ దంపతులు

**వివాహితకు మంగళసూత్రం, వస్త్రాలు, మట్టెలు బహుకరణ**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం సాతారం గ్రామానికి చెందిన కొండవేణి వనజ-గంగాధర్ దంపతుల కనిష్ట కుమార్తె అశ్విని వివాహం సందర్భంగా, కోరుట్లకు చెందిన అడ్వకేట్ తోకల రమేశ్-జ్యోస్న దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. పుస్తె-మట్టెల బహుకరణ వారు కొత్త వధువుకు మంగళసూత్రం, మట్టెలు, వస్త్రాలు బహుకరించి, సంతోషంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, బంధువులు అడ్వకేట్ దంపతుల ఉదారతను ప్రశంసిస్తూ, “ఇలాంటి మానవతా దృక్పథం ప్రతి ఒక్కరిలో ఉండాలి” ఆకాంక్షించారు.

# కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి..!

**ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్..**



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ ):** ఈ ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం, పత్తి, మక్కలు ఇతర పంటల కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. ఆయా పంటల ఉత్పత్తుల సేకరణ, చేయాలిసిన ఏర్పాట్లు తదితర అంశాలపై పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ, ఐకెపి, మెప్మా, డీసీఎంఎస్ తదితర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ ఏడాది ఏఏ పంటల ఉత్పత్తి ఎంత వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారిని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మొత్తం జిల్లాలో 238 కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయగా, ఇప్పటివరకు 171 కొనుగోలు కేంద్రాలు ఐకెపి, పిఎసిఎస్, మెప్మా డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయని, మిగతావి వారం రోజుల్లోగా ప్రారంభిస్తారని ఆయా శాఖల అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వ్యవసాయ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రెండు లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నామని వెల్లడించారు. ఈ మేరకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, నీటి వసతి విద్యుత్ వసతి పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. గన్ని సంచుల కొరతలేదని ఇంకా కావాల్సినవి తెప్పించాలని ఆదేశించారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సిసిఐ ఆధ్వర్యంలో రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మక్కల కొనుగోలు కేంద్రాల ప్రారంభమయ్యాయని ఆయా మండలాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, డిఆర్డిఓ శేషాద్రి, డీసీ ఎస్ ఓ చంద్ర ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించండి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్
- కథలాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ
- రెవెన్యూ రికార్డుల పరిశీలన



**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “భూ భారతి” కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను జాప్యం లేకుండా వేగవంతంగా పరిష్కరించాలంటూ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కథలాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, రెవెన్యూ రికార్డులు, దరఖాస్తుల స్థితిని సమీక్షించారు.

**మాడ్యూల్ వారీగా వివరాలు కోరిన కలెక్టర్**

తహసీల్దార్ వద్ద నుండి కలెక్టర్ భూభారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై వివరాలను తెలుసుకున్నారు.ఏ మాడ్యూల్‌లో ఎన్ని దరఖాస్తులు పరిష్కరించబడ్డాయి, ఎన్ని ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి, ఎవరెవరికి నోటీసులు జారీ చేశారో, క్షేత్రస్థాయి పరిశీలన ఎంతవరకు పూర్తయిందో విశదంగా సమీక్షించారు.’దరఖాస్తుల పరిష్కారంలో ఏ జాప్యం జరగకూడదు. నిర్దేశిత గడువులోపు అన్ని అర్జీలు తుది నిర్ణయానికి రావాలని కలెక్టర్ అధికారులకు స్పష్టంగా తెలిపారు.

**తిరస్కరణ కారణాలు స్పష్టంగా ఇవ్వాలి**

దరఖాస్తులు తిరస్కరించాల్సిన అవసరం వచ్చినప్పుడు, ‘తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా రికార్డు చేయాలి. ప్రజల్లో అనుమానాలు రాకుండా పారదర్శకతతో వ్యవహరించాల’ని సూచించారు.సాదా బైనామా, పీఓటీ (పవర్ ఆఫ్ అటార్నీ) కు సంబంధించిన అప్లికేషన్లను పూర్తిగా పరిశీలించి, వెంట వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో సక్రమ విచారణ జరిపి మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

**మీసేవ సర్టిఫికెట్లపై దృష్టి పెట్టాలి**

అలాగే, మీసేవ సర్టిఫికెట్లు పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పూర్తి చేసి,ప్రజలకు సమయానికి సర్టిఫికెట్లు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.’ప్రతి అధికారికి ప్రజల పట్ల బాధ్యత ఉండాలి. రెవెన్యూ సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా పనిచేయాల’ని ఆయన సూచించారు.ఈ తనిఖీలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, ఎమ్మార్వో వినోద్‌కుమార్, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి



**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయండి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలైన లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేసే విధంగా చూడాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం 400చదరపు అడుగుల లోపు స్థలం ఉన్నవారు జి ప్లస్ వన్ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం చేపట్టే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ప్రజలకు తెలిపాలని అధికారులకు సూచించారు.పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు త్వరగా పొందాలని లబ్ధిదారులకు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందిస్తుందని, రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు లబ్ధిదారులే చెల్లించాలని తెలిపారు. జగిత్యాల పట్టణంలో ఇసుక బజార్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని లబ్ధిదారులు వినియోగిచుకోవాలని తెలిపారు.నాణ్యత లోపించకుండా సకాలంలో పనులు పూర్తిచేయాలనీ తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేసి బిల్లులు పొందాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ప్రతి ఇంటి బేస్మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్ల ప్రగతిని, అలాగే పూర్తయిన ఇండ్ల ఫినిషింగ్ వారం వారం రిపోర్టు లను, టార్గెట్ ప్రకారం ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని అన్ని యూనిట్స్ ఫాలో కావాలని అధికారులను ఆదేశించారు ఈ పర్యటనలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి, ఎమ్మార్వో వినోద్ కుమార్, ఎంపీడీవో శంకర్ , మరియు సంబంధిత అధికారులు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
25 అక్టోబర్ 2025


# జీరో ఫెయిల్యూర్ లక్ష్యంగా ముందుకెళ్లాలి





- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- జగిత్యాల జిల్లాలో పదో తరగతి విద్యార్థుల ఫలితాలపై ప్రత్యేక దృష్టి

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలోని పదో తరగతి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 100% ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన విద్యా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజగౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము పాల్గొన్నారు.

### చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ చూపాలి. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేక తరగతులునిర్వహించాలని, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.

### సిలబస్ పూర్తి, పోషకుల సమావేశాలు తప్పనిసరి

జగిత్యాల జిల్లాలో మొత్తం 7,289 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాల సమయానుకూలంగా సిలబస్ పూర్తి చేయడం, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించడం, విద్యార్థుల బోధన పట్ల రోజువారీ సమీక్ష జరపాలని సూచించారు.

### గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్

ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు 'సీ' గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. వారు వెనుకబడిన అంశాలను గుర్తించి, వాటిపై ప్రత్యేక ప్రణాళికతో బోధన కొనసాగించాలని ఆదేశించారు.'తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, పిల్లలను చదువుపై ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు.

### జీరో పర్సెంట్ ఫెయిల్యూర్ లక్ష్యం

ప్రస్తుత విద్యా సంవత్సరానికి లక్ష్యం జీరో పర్సెంట్ ఫెయిల్యూర్. 100% పాస్ ఫలితాలు సాధించడానికి ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు ప్రత్యేక బాధ్యతగా ముందుకెళ్లాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైతే బెస్ట్ మెథడ్స్, ఎక్స్పర్ట్ టీచర్లు, ప్రత్యేక ఇంటర్వెన్షన్ ప్రోగ్రాములు అందిస్తామని, కానీ ఫలితాలు సాధించటం మాత్రం పాఠశాలల బాధ్యతగా ఉండాలని పేర్కొన్నారు.

### డేటా అప్‌డేట్, పాఠశాల పరిశుభ్రతపై దృష్టి

జాతీయస్థాయిలో జిల్లాకు మెరుగైన ర్యాంకింగ్ రావాలంటే ఆన్‌లైన్ డేటా అప్‌డేట్ చేయడం తప్పనిసరి అని కలెక్టర్ చెప్పారు.'మధ్యాహ్న భోజనం, టాయిలెట్లు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత వంటి అంశాల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడద'ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, ఏపీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# అకాల వర్షంతో పడిపోయిన పంటలను పరిశీలించిన జూలకంటి

- ఎకరానికి పంట నష్టం రూ.30 వేలు అందించాలి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** అకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం లోని ఐలాపురం గ్రామ శివారులో ఆకాల వర్షాలతో పడిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. నేరుగా పంట పొలాల్లోకి వెళ్లి నేలకొరిగిన పొలాలను పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఎన్నో కష్టాలు పడి పంటలు సాగు చేసుకుంటున్నా ప్రకృతి వైపరీత్యాల కారణంగా అకాల వర్షాలతో చేతికొచ్చిన పంటలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 40 వేల కు పైగా పెట్టుబడి పెట్టారని తీరా ఇప్పుడు ఆకాల వర్షాలతో పంట మొత్తం దెబ్బతిన్నదన్నారు. గత 3 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షల ఎకరాల పత్తి, వరి, ఇతర పంటలు దెబ్బతిన్నాయన్నారు. నష్ట పోయిన పంటలకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు పర్యటన చేసి విచారణ జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయన్న, హనుమ నాయక్, చిన్న సాయన్న, నాగేశ్వర రావు నాయక్, వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి ఆలయంలో అమ్మోరు తల్లి





- కార్తీక మాసంలో 'రోజుకో దేవుడికి ఆహ్వానం
- వినూత్న రీతిలో భక్తుల ప్రయోగం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ప్రతీయేటా కార్తీక మాసంలో ప్రతీ ఆలయంలో లక్షదీపోత్సవం..



దీపాలంకరణతో కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయి-ంతే..కోరుట్లలోని త్రిశక్తి ఆలయంలో నిర్వాహకులు తమ ప్రత్యేకతను చాటుకుంటారు. ఈయేడు ఈ నెలంతా రోజుకో దేవుడిని..లేదా..దేవతను ఆహ్వానించాలని నిర్ణయించారు.

### దీపాలంకరణ'తో ఆహ్వానం

త్రిశక్తి ఆలయంలో ప్రత్యేక కళాకారులైన కార్తిక్..నవ్య..విజయ్ లు తమలోని కళానైపుణ్యాన్ని ప్రదర్శించి దేవతామూర్తులను తీర్చిదిద్దుతున్నారు. వారి చుట్టూ దీపాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్తీక మాసంలో దేవీ దర్శనం కోసం వచ్చే భక్తులు ఈ దేవతామూర్తులను చూసి తరించి పోతు న్నట్టు పూజారి శంకర్ 'నేటి సాక్షి'కి చెప్పారు.

# కస్తూర్బా గురుకుల పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**నేటి సాక్షి .కొడిమ్యాల :** అక్టోబర్ 22 :శుక్రవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సంద్రాలపల్లి కస్తూర్బా, గురుకుల పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థుల. సిబ్బంది హాజరు పట్టికను హాస్టల్ లో గల మెస్ వంటగది, స్టోర్ రూం లను పరిశీలించారు. పాఠశాలలో, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. చలికాలం విష జ్వరాలు ప్రబలకుండా సరైన శానిటేషన్ పాటించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. వారి వెంట తాసిల్దార్ కిరణ్ కుమార్, అర్. ఐ.లు తాదానంతరం రెవెన్యూ భూభారతి రికార్డులు పరిశీలించారు.

# ఐక్యరాజ్యసమితి డే సందర్భంగా విద్యార్థులకు అవగాహన

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రపంచ దేశాల మధ్య శాంతి భద్రతలు నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో 1945 అక్టోబర్ 24న ఐక్యరాజ్యసమితి ని స్థాపించడం జరిగిందని నలగొండ జిల్లా గురుకుల రీజినల్ కో-ఆర్డినేటర్ బలరాం అన్నారు. ఐక్యరాజ్యసమితి డే సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని అవంతిపురం గిరిజన గురుకుల కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మరో గ్రంథాలయ ఉద్యమకారులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ, దేశంలో శాంతి భద్రతలు పెంపొందించడంలో విద్యార్థులు ముందు ఉండాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజల మధ్య శాంతి సమానత్వం అభివృద్ధి సాధించడానికి దేశాలు రాష్ట్రాలు గ్రామాలు విద్యార్థులు చైతన్యం పొంది సమానత్వం కోసం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం కోసం, చరిత్రను చదువుతూ, తోడ్పడాలని దేశాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా విద్యార్థులకు మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు ఆర్సిఓ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ రాజరత్నం, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, అధ్యాపకులు కళ్యాణ్ కుమార్ రామచంద్రరావు, పిడి మంగ్యా నాయక్, శ్రవణ్ కుమార్ యాదయ్య, బాలరాజు, సరిత, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలే భవిష్యత్తు బాటలు

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

### కథలాపూర్ జెడ్పీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి విద్యనే ప్రధాన ఆయుధంగా తీసుకోవాలని, పాఠశాలల్లో నాణ్యమైన బోధనతోపాటు శుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కథలాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా "పీఎం పోషణ్" (మధ్యాహ్న భోజన పథకం) అమలును పరిశీలించారు.

### విద్యార్థులతో కలెక్టర్ సంభాషణ

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. 'మీకు ఏవైనా సమస్యలు ఉన్నాయా? బోధన సంతృప్తికరంగా జరుగుతోందా?"అని ప్రశ్నించారు. విద్యార్థులు తెలిపిన అంశాలను శ్రద్ధగా విన్న ఆయన, ఉపాధ్యాయులు విద్యార్థుల విద్య, ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ చూపాలని సూచించారు.

### మధ్యాహ్న భోజనంపై సమగ్ర తనిఖీ

కలెక్టర్ భోజనశాల, వంటగది, స్టోర్‌రూమ్‌లను స్వయంగా పరిశీలించారు. బియ్యం నాణ్యత, వంట సరుకులు, వంటగది పరిశుభ్రత పై అధికారులను, వంట నిర్వాహకులను ప్రశ్నించారు. 'ప్రభుత్వం నిర్ణయించిన మెను ప్రకారమే విద్యార్థులకు వండి వడ్డించాలి. శుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాల'ని ఆయన సూచించారు.